ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
ఆదివారం, ఫిబ్రవరి 22, 2026 | సంపుటి - 20 | సంచిక 165 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

**ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్**

**నిఘా వర్గాల హెచ్చరికలు జారీ**

**ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర**



న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో దిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా

తరువాయి 2లో




2

## అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

**సుంకాలు వెంటనే అమల్లోకి..**

**సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన**

**సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ**

**వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక**

న్యూఢిల్లీ : ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి

## డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు

కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి

ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం

భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి

డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి



వికారాబాద్ : గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.

తరువాయి 2లో

**భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు.**



## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

**దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

తరువాయి 2లో



## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు !

**అంతర్జాతీయ పరిణామాలతో పైపైకి..**

న్యూఢిల్లీ : దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ వారం మధ్యలో కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి, శనివారం ఉదయం మరోసారి పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైంది.

తరువాయి 2లో

## ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

**అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్**

**కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 : ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్

2లో

## నెలాఖరు వరకు తెలంగాణలో పత్తి కొనుగోళ్లు



2

**రాష్ట్ర ప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ**

**కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు వెంటనే స్పందించారు**

**పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి**

**పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి**

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి**



2

## తిరుమలలో పెరిగిన రద్దీ

**దర్శనానికి 18 నుంచి 20 గంటలు**

**వేసవి రద్దీకి అనుగుణంగా టిటిడి ప్రణాళిక**

# దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

**ఓటరు జాబితాతో పాటు, దేశంలోనూ స్థానం లేకుండా చేస్తాం**

**కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక**



గౌహతి : నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు.

తరువాయి 2లో



## దేవాలయం లాంటి సభను అపహాస్య చేసిన వైసిపి

**వారి దుర్మార్గాలకు అంతు లేకుండా పోయింది**

**మంత్రి కొల్లురవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం**

విజయవాడ : వైసీపీ నాయకుల ప్రవర్తన చాలా దుర్మార్గంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజా సమస్యల మీద మాట్లాడాల్సిన దేవా లయం లాంటి అసెంబ్లీని.. వైసీపీ సభ్యులు అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు.

2

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

**వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణశాఖ**




# పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం

పాతవస్తువులు ఇస్తే నిత్యాసవర వస్తువులు ఇస్తున్నాం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో చెత్త ఏరివేత చేపట్టాం

వినుకొండ సభలో సిఎం చంద్రబాబు వెల్లడి

పల్నాడు : గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజ రయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీ లించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం

తరువాయి 2లో

## ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

ఎల్ ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి.ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం ఢిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

## పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం

వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్ధులం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి.పచ్చదనం- పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు. ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరువుతున్నా. మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం అన్నారు. గిట్టుబాటు వచ్చే పంటలు వేయిస్తున్నాం. రైతులకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. అగ్రికల్చర్ నిపుణులను అందుబాటులో ఉంచుతున్నాం. రైతాంగం టెక్నాలజీని అందిపుచ్చుకుంటోంది. మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యం తదితర కార్యక్రమాలను నేనే ప్రారంభించానని వివరించారు. వారసత్వంగా వచ్చే పంటలే పండిస్తే ఆదాయం లేకుండా ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రూ.5కే భోజనం పెడుతున్నాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం అని అన్నారు. కొత్త విషయాలు నేర్చుకునేందుకు ముందుంటా. ఆదాయానికి చిరునామాగా మన రాష్ట్రం ఉండాలి. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. ఢిల్లీలో జరిగిన ఏఐ సమిట్‌కు కాంగ్రెస్ వాళ్లు ఆటంకం కలిగించారు. నిన్న ఢిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తల వైఖరి చూసి చాలా బాధపడ్డా. దేశానికి ఎంతో మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని చంద్రబాబు అన్నారు.

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బ్జడెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## దేవాలయం లాంటి సభను అపహాస్య చేసిన వైసిపి

'జగన్ అసెంబ్లీకి రారు.. శాసనమండలిలో సభ జరగనివ్వరు' అంటూ మంత్రి విరుచుకుపడ్డారు. ఏపీ శాసనమండలిలో వైసీపీ నేతల తీరుపై మంత్రి కొల్లురవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..జగన్ సీఎంగా ఉన్నప్పుడు మద్యం పేరుతో దోచుకోవడమే కాకుండా భూములను కూడా దోచుకున్నారని కొల్లురవీంద్ర ఆరోపించారు. ఆఖరికి ప్రపంచమంతా పవిత్రంగా భావించే తిరుమల లడ్డూను కూడా కల్తీ చేశారన్నారు. తిరుమల లడ్డూలో నెయ్యి వాడకుండా నెయ్యిని సృష్టించారంటూ దుయ్యబట్టారు. కలియుగ దైవంగా భావించే వేంకటేశ్వర స్వామి పటాన్ని.. కాళ్లకు చెప్పులు వేసుకుని పట్టుకుని మరీ శాసనమండలిలో తిరిగారన్నారు. సొంత ఖర్చులతో మంత్రి లోకేశ్ క్రికెట్ మ్యాచ్ చూడడానికి వెళ్తే.. దాన్ని కూడా రాజకీయం చేశారంటూ మంత్రి మండిపడ్డారు. మంత్రి లోకేశ్ ప్రభుత్వధనాన్ని ఎక్కడా వృథా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కాగా, సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్రకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆపై స్వామివారి నాగులపుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నిరుపేదలకు వరంగా సిఎం సహాయనిధి

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం,ఫిబ్రవరి21 : నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఎందరికో ఆరోగ్య పరంగా ఆదుకుంటోందని అన్నారు. శనివారం నర్సీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నలుగురు లబ్ధిదారులకు రూ. 12.31 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ విడతలో మాకవరపాలెం మండలానికి చెందిన ఇద్దరు, నాతవరం మండలానికి చెందిన ఒకరు, నర్సీపట్నం మండలానికి చెందిన ఒకరికి ఈ సహాయం అందించినట్లు చెప్పారు. నియోజకవర్గవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 164 మంది లబ్ధిదారులకు రూ. 1.67 కోట్లు మేర ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి

రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

## అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్? నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్? పోస్ట్?లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్? హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్?లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్?లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్?హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్? అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్?తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్?హౌస్?లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్?తో ట్రేడ్? డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్?- పాక్? యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.భారత్?-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు. ఆ యుద్ధం అణు యుద్ధానికి దారితీసేలా సాగుతోందని అన్నారు. దానిని టారిఫ్‌ల ద్వారానే ఆపినట్లు చెప్పారు. ఇరు దేశాలకు యుద్ధం చేయాలనుకుంటే చేయండని, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు తేల్చి చెప్పాను. ప్రతి దేశంపై 200 శాతం టారిఫ్ విధిస్తాను హెచ్చరించాను. దీంతో ఇరుదేశాలు ఫోన్ చేసి విరమణ ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను. పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా? అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

## నెలాఖరు వరకు తెలంగాణలో పత్తి కొనుగోళ్లు

హైదరాబాద్ : రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు. రాష్ట్రంలోని ప్రతి పత్తి రైతు తన పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సీసీఐ సీఎండీ శ్రీ లలిత్ కుమార్ గుప్తా మరియు కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్‌లకు మంత్రి ఆదేశాలతో వ్యవసాయశాఖ సెక్రటరీ లేఖ రాశారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనుగోళ్ల గడువు పొడిగించడంతో రైతులకు ఉపశమనం లభించిందని మంత్రి తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని రైతులు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని మంత్రి కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు !

గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, శుక్రవారంతో పోలిస్తే 24 క్యారెట్ల బంగారంపై రూ.880, 22 క్యారెట్లపై రూ.800 మేర పెరిగింది. దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధోరణి కనిపించింది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,57,520 ఉండగా, ముంబైలో రూ.1,57,370, చెన్నైలో రూ.1,57,300గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలే బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, డాలర్ విలువలో మార్పులు, ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. ఈ కారణంగానే పసిడికి డిమాండ్ పెరిగి ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ వర్గాలు వివరిస్తున్నాయి. ఈ ధరల పెరుగుదల సాధారణ వినియోగదారులపై, ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం కొనుగోలు చేసే వారిపై ప్రభావం చూపనుంది.

## ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

## దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు' అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు.రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

### బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

అమరావతి : రాష్ట్రంలో కొద్ది రోజులుగా వాతావరణంలో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చలి తీవ్రత తగ్గుతూ, ఎండలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. తూర్పుగోదావరి జిల్లాలో ఆది, సోమవారం పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. అలాగే.. పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# తిరుమలలో పెరిగిన రద్దీ

తిరుమల : తిరుమల శ్రీవారి దర్శనానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. దీంతో స్వామి వారి సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. కాగా శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. ఇదిలావుంటే త్వరలో ప్రారంభం కానున్న వేసవి సెలవులకు రానున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సమర్థవంతంగా చేపడుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. గత రెండు,మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత రోజు దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యంలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వేసవి సెలవుల్లో కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే నేపథ్యంలో వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నడకదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేసి మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కలిగేలా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అదనపు ఈవో తెలిపారు. ఈసారి ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచి, గంటల వారీగా ఇన్?అవుట్ ఎ÷-లో, వేచి ఉండే సమయాన్ని ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కేటగిరీల దర్శనాలను డేటా ఆధారంగా హేతుబద్ధంగా కంపా÷-టం÷-మెంట్లు, క్యూ లైన్లలో భక్తులు వేగంగా దర్శనం పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత వేసవిలో జూన్ నెలలో సగటున రోజుకు 80 వేల నుంచి 82 వేల మందికి దర్శనం కల్పించామని, అలాగే 2026 జనవరిలో రోజుకు సగటున 74 వేల మందికి పైగా దర్శనం కల్పించినట్లు గుర్తు చేశారు. ఇది సమర్థవంతమైన టైమ్ మేనేజ్‌మెంట్, అన్ని విభాగాల సమన్వయంతో సాధ్యమైందని వివరించారు. వేసవిలో భక్తులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా టీటీడీ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని అదనపు ఈవో ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

**ప్రజలకు ఎవరేంటో తెలుసు**

**తనపై దాడి చేసేందుకు షబ్బీర్ కుట్ర**

**ఇక ప్రజల్లో ఉంటే తేల్చుకుంటా**

**తనకేదైనా జరిగితే సిఎం రేవంత్‌దే బాధ్యత**

**కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హెచ్చరిక**



కామారెడ్డి,ఫిబ్రవరి21 : కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అవినీతిలో కింగ్ అన్నారని.. తనపై ఏ ఒక్క అవినీతి బయటపడినా స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. కామారెడ్డిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి ఓడిపోయిన కామారెడ్డిలో షబ్బీర్ అలీ అన్నీ తానే అంటున్నారని చెప్పుకొచ్చారు. తనను కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్, జడ్పీటీసీ చేశామని అన్నారని.. ఆయన కామారెడ్డికి చేసిందేమీ లేదని విమర్శించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన అవకాశంతో తాను కాంగ్రెస్ నుంచి గతంలో గెలిచానని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ప్రస్తావించారు. 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి నా రాజకీయ గురువు. నువ్వు మా తండ్రి వద్ద చేతులు కట్టుకుని నిలబడ్డావ్. నువ్వు కట్టిన ఐదు అంతస్తుల భవనానికి మున్సిపల్ అనుమతి లేదు. ఈ నియోజకవర్గం నీ సొంతం కాదు. నీవల్లే నేను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాను. అసెంబ్లీలో హుందాగా ఉండాలని మాట్లాడిన నన్ను ఇలా చీప్‌గా మాట్లాడేలా చేశారు. నాపై నిందలేస్తే ఎలా ఉంటుందో ఈ రోజు చూశారు. ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. నాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎస్పీకి ఫిర్యాదు చేశా. మా వాళ్లు ఎవరూ రావద్దని నేను చెబితే మీరు వేలాదిగా తరలిరావాలని మెసేజ్‌లు పెట్టారు. రేపటి నుంచి గ్రామాలకు వస్తా, ఎవరు అడ్డుకుంటారో చూస్తా. బాన్సువాడలో గొడవ జరిగితే మేం మాట్లాడి సద్దుమణిగేలా చేశాం' అని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి తెలిపారు. 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎలాంటి అక్రమాలు లేవు. నేను ఒక్క గజం అమ్మినా నిరూపించాలని వెంకటరమణా రెడ్డి సవాల్ విసిరారు. 'దొంగలెవరో ప్రజలకు తెలుసు. నాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత. రేపటి నుంచి యుద్ధమే. ఇది సీఎంకు, నాకూ మధ్య యుద్ధం. కలెక్టర్ వద్ద కూర్చుందాం. కాలేజీ కమిటీ పేరిట ఎఫ్‌డీలు ఉన్నాయి. అరోరా ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన అక్రమాలపై పోరాడాం. తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డిలో పెట్టమని కోరాం. అప్పుడు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ ఏం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకోం. సోమవారం కలెక్టర్ వద్దకు వెళ్దాం. నాపై ఒక్క తప్పు తేలినా కాళ్లు పట్టుకుంటా, పదవి వదులుకుంటా. రమ్మంటే సీఎంకు వస్తా' అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ కాలేజీ భూముల్లో ఒక్క ఇంచు తేడా వచ్చిన రాజీనామా చేస్తానన్నారు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి. దొంగ ఎవరో దొర ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఇన్ని రోజులు ప్రశాంతంగా ఉన్న కామారెడ్డిని రణరంగంగా మార్చారని ఫైర్ అయ్యారు. తనను చంపుతామని బెదిరించారని..ఇవాళ ఆ పనిచేశారని ఆరోపించారు. తాను పిలిస్తే వేలమంది రోడ్లమీదకు వచ్చేవాళ్లు.. అపుడు పరిస్థితి ఎలా ఉండేదని ప్రశ్నించారు వెంకటరమణా రెడ్డి. తాను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పారు. రేపటి నుంచి గ్రామాల్లో తిరుగుతా. ఇక యుద్ధ వాతారణమేనని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి హెచ్చరించారు. తనపై ఏం జరిగినా ప్రభుత్వానిది, సీఎందే బాధ్యత అనిచెప్పారు. ఇవాళ కారు బోల్తా పడింది రేపు మీ ప్రభుత్వం కూడా బోల్తా పడుతుందన్నారు. తమ కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో తన నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుంచి భరించే ప్రసక్తే లేదన్నారు.

## ప్రధాని నివాసం కోసం మురికివాడల ఖాళీ

**ఇప్పటికే నోటీసులు ఇచ్చిన అధికారులు**

**దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు జారీ**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి21 : దేశ రాజధాని న్యూఢిల్లీలో పరధాని నూతన నివాస నిర్మాణం.. దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మురికి వాడల్లో నివాసముంటున్న కుటుంబాలపై పడింది. అక్కడి నుంచి ఖాళీ చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ వారిని ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు పంపింది. అక్కడి నుంచి ఖాళీ చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చ రించింది. దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు అందాయని తెలుస్తున్నది. అయితే కచ్చితమైన గడువు తేదీని పేర్కొనకపోవడం, పునరావాసంపై ఎలాంటి స్పష్టతా లేకపోవడంతో అక్కడి స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధాని నూతన నివాసం నిర్మాణం నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నోటీసులు వచ్చినట్టు అంతా భావిస్తున్నారు. రేస్‌కోర్స్ రోడ్ వెంట ఉన్న భాయిరామ్ క్యాంప్, మస్జీద్ క్యాంప్, డిఐడి క్యాంప్ నివాసితులకు ఈ నోటీసులు అందినట్టు సమాచారం. నోటీసులో ఆ భూమిని ప్రభుత్వానికి చెందినదనీ, ఇకపై అక్కడ నివసించడం అనధికారికంగా పరిగణిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆదేశాలను పాటించకపోతే చట్ట ప్రకారం అక్కడి నుంచి తొలగింపు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. ఈ నోటీసుతో అక్కడి స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చాలా మంది నిరుపేదల అక్కడ నివసిస్తూ సమీప ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్నారు. ఖాళీ చేయాల్సిన గడువు, పునరావాసం, ప్రత్యామ్నాయాలపై ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదని వారు అంటున్నారు. కాగా వారు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదించి.. పునరావాసంపై స్పష్టత కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా ఈ చర్యలు రాజధాని సెంట్రల్ జోన్ ప్రాంతంలోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే విస్తృత ప్రణాళికలో భాగమని అధికారులు తెలిపారు.

## పసి పిల్లలపై లైంగిక దాడులు

**33 మంది బాలలకు నరకం చూపిన దంపతులు**

**మరణశిక్ష విధించిన సిబిఐ కోర్టు**

లక్నో,ఫిబ్రవరి21 : అభంశుభం తెలియని పసి పిల్లలపై కొందరు మానవ మృగాలు లైంగిక వేధింపులకు పాల్పడ్డ కేసులో దంపతులకుమరణశిక్ష పడింది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారికి కోర్టులు సైతం కఠిన శిక్షలు విధిస్తున్నాయి. తాజాగా ఇలాంటి ఓ కేసు విషయంలో దంపతులకు మరణశిక్ష పడింది. పదేళ్లలో 33 మంది బాలురపై లైంగిక దాడికి పాల్పడటంతో పాటు, ఆ దృశ్యాలను చిత్రీకరించి విదేశాలకు పంపించిన ఈ నరరూప రాక్షస దంపతులకు సరైన శిక్షపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రామ్ భవాన్.. చిత్రకూట్ జిల్లాలో గతంలో నీటిపారుదల శాఖలో జూనియర్ ఇంజినీర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో తన భార్య దుర్గావతితో కలిసి 2010-2020 మధ్య.. బందా, చిత్రకూట్ ప్రాంతాల్లో బాలురపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. వీరి దారుణాలకు బలైన వారిలో మూడేళ్ల వయసు చిన్నారులు కూడా ఉన్నారు. ఆన్‌లైన్ వీడియో గేమ్స్, బహుమతులు, తినుబండారాల పేరుతో పిల్లలను మభ్యపెట్టి ఇంటికి రప్పించి ఈ దారుణాలకు ఒడిగట్టారు. ఈ దంపతుల దారుణాలకు సంబంధించిన 2 లక్షల వీడియోలు, ఫొటోలను ఇంటర్నెట్ ద్వారా 47 దేశాలకు పంపించారు. నిందితులపై సీబీఐ 2020 అక్టోబరులో కేసు నమోదు చేసింది. మైనర్ బాధితుల పట్ల సీబీఐ దర్యాప్తు సున్నితంగానే కొనసాగింది. రామ్ భవాన్, అతడి భార్యపై 2021 ఫిబ్రవరిలో సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ దంపతుల నుంచి ప్రాణాలతో బయటపడిన పిల్లల్లో కొందరి ప్రైవేట్ భాగాలపై గాయాలు అయ్యాయని, వారిలో కొందరు ఏళ్ల తరబడి ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఐదేళ్ల పాటు యూపీలోని పోక్సో కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. తాజాగా కోర్టు తుది తీర్పును వెల్లడించింది. దీన్ని అత్యంత అరుదైన కేసుగా పోక్సో కోర్టు అభివర్ణించింది. ఈ కేసులో నిందితులైన మాజీ ఇంజినీరు దంపతులకు మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. అలానే బాధితులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## గడ్డి మందుతో ప్రాణాలు హరీ

**దానిని వెంటనే నిషేధించాలి**

**మాజీ ఎంపి బి. వినోద్ డిమాండ్**

హైదరాబాద్,ఫిబ్రవరి21 : మనుషుల ప్రాణాలను హరిస్తున్న పారాక్వాట్ డిక్లోరైడ్ గడ్డి మందు వాడకుండా నిషేధం విధించాలని, దీనిపై ప్రభుత్వం ఆలోచన చేయాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రతి నెలా ఈ మందు తాగి పదుల సంఖ్యలో కరీంనగర్, వరంగల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరి మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉందని అన్నారు. ఈ మందుకు విరుగుడు మందు లేకపోవడం వల్ల తాగిన వ్యక్తులు చనిపోతున్నారని పేర్కొన్నారు. పారాక్వాట్ డిక్లోరైడ్ వాడకాన్ని ఒడిశా ప్రభుత్వం ప్రతి ఆరు నెలల పాటు నిషేధిస్తూ వస్తోందని, ప్రపంచంలో 70 దేశాలు ఈ గడ్డి మందును నిషేదించాయని వెల్లడించారు. పారా క్విట్ డై క్లోరైడ్‌ను నిషేధించాలని సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి, సీఎస్ రామకృష్ణారావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండరామ్ రెడ్డి,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కిషన్‌కు లేఖ రాశారని వివరించారు. తెలుగు రాష్టాల్లో పారా క్విట్ డై క్లోరైడ్ గడ్డి మందు తాగి ఎక్కువ మంది చనిపోతున్నారనికొందరు వైద్యులు కూడా వెల్లడించారు. ఈ గడ్డి మందు వాడకంపై గ్రామాల్లో తిరిగి ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నామని, దీనిని నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు. ఎండో సల్ఫన్ అనే మందును ఇండియాలో బ్యాన్ చేసినట్లుగానే పారాక్వాట్ డిక్లోరైడ్ గడ్డి మందు త్రాగి బ్రతికేవాళ్లు సైతం సైడ్ ఎఫెక్ట్స్ తో చనిపోతున్నారని వివరించారు. పారాక్వాట్ డిక్లోరైడ్ గడ్డి మందును వాడిన తర్వాత మిగిలిన మందును రైతులు దాచుకోవద్దని సూచించారు.

## వైసిపి అధ్యక్ష బాధ్యతల నుంచి జగన్‌ను తప్పించండి

**జగన్‌ను తొలగిస్తే విపక్ష హోదా అయినా దక్కుతుంది**

**మంత్రి టిజి భత్ సంచలన వ్యాఖ్యలు**

కర్నూలు,ఫిబ్రవరి21 : వైసిపి ధ్యక్షుడిగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థానంలో కొత్త వ్యక్తిని ఎన్నుకుంటే.. 2029 ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హోదా అయినా దక్కే అవకాశం ఉంటుందని మంత్రి టిజి భరత్ సూచించారు. వైసీపీ అధ్యక్షుడిని మార్చాలని భావిస్తున్న నాయకులకు తాను ఆర్థికంగా సహాయం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని టీజీ భరత్ తెలిపారు. ఈ మేరకు వైసీపీ నేతలకు మంత్రి టీజీ భరత్ బంపరాఫర్ ప్రకటించారు. కర్నూలులో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై కూడా మంత్రి స్పందించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

**కనీసం ఈ ఏడాదిలోనైనా 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి**

**పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం**

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి**

హైదరాబాద్,ఫిబ్రవరి21 : తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్టానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజురు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రం లో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0లో భాగస్వామ్యం కాలేదు. అయితే 2023 తరువాత మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం 2.0 లో రాష్ట్రం అధికారికంగా చేరింది. 2024 ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం 2.0కు ఆమోదం తెలిపి, ఆవాస్-?2018 సర్వే నవీకరణ తర్వాత సాచురేషన్ పద్ధతిలో గృహాల మంజూరు చేయాలని నిర్ణయించినప్పటికీ, పాత డేటా ఆధారంగా 2024-25 మరియు 2025-26 సంవత్సరాలకు ఇతర రాష్ట్రాలకు 1.19 కోట్ల గృహాలను కేటాయించింది. తెలంగాణ రాష్ట్రం ఖఓఉజ 1.0 లో భాగస్వామ్యం కాకపోవడంతో 2018 పెండింగ్ డాటా లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ విస్తృత సర్వే నిర్వహించి అర్హులైన లబ్దిదారుల డేటాబేస్‌ను సిద్ధం చేసుకుంది. అయినప్పటికీ, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఆవాస్?2024 మొబైల్ యాప్ ద్వారా మరోసారి సర్వే నిర్వహించి మొత్తం 11.57 లక్షల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లలో ఏర్పడిన పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరములో 3 లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లను మజూరు చేయాలని' మంత్రి పొంగులేటి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్,ఫిబ్రవరి21 : జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ మీడియా అకాడమి కట్టుబడి ఉందని చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారంనాడు తెలంగాణ మీడియా అకాడమిలోని కాన్ఫరెన్సు హాలులో 2వ పాలకమండలి సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని 8 జిల్లాలకు చెందిన జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, వివిధ అంశాలపై 7 వర్క్ షాప్ లు, 12 మంది సీనియర్ జర్నలిస్టులు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలియపర్చాలనే ఉద్దేశ్యంతో వారి జీవితాలపై మోనోగ్రాఫ్స్ ముద్రించినట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా విడతల వారీగా 120 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, 5 సంవత్సరాల కాల పరిమితితో నెలకు 3 వేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించినట్లు ఆయన వివరించారు. అదే విధంగా అనారోగ్యం, ప్రమాదాలకు గురైన 19 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేశామన్నారు. అకాడమి భవన నిర్వహణలో భాగంగా 250 మంది సీటింగ్ కెపాసిటీ గల ఆడిటోరియం అ÷-దదెకు ఇవ్వడానికి సమావేశంలో చర్చించగా కమిటీ సభ్యులు తమ ఆమోదం తెలుపడం పట్ల కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వర్కింగ్ కౌన్సిల్ సభ్యులు మీడియా అకాడమి భవన నిర్వహణలో భాగంగా ఆడిటోరియం అద్దెకు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేస్తునే ఈ విధానం పూర్తిగా ఆన్ లైన్ విధానం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా మీడియా అకాడమి వెబ్ సైట్లో ఆయా తేదీలు, సమయ పాలనని పొందుపర్చాలని సూచించారు. అప్పుడే పూర్తి పారదర్శకత చేకూరుతుందని వారు వెల్లడించారు. అందుకోసం ప్రభుత్వ ఆధీనంలోని రవీంద్రభారతి, జె.ఎన్.టి.యూ., సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయాకు సంబంధించిన విధి, విధానాలను అధ్యయనం చేసి అ÷-దదెకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని మీడియా అకాడమి కార్యదర్శికి సూచించారు. మాస్ కమ్యూనికేషన్ ఇంచార్జి హెడ్ డా. సునిల్ కుమార్ పోతన, దూరదర్శన్ కేంద్ర ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి ఎ. చాందిని, ఆల్ ఇండియా రేడియే ప్రోగ్రామ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. రమేష్ సుంకసారి, స్పెషల్ గెస్ట్ వీర నారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ బి.వి. కృష్ణాజీరావు, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి21 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2026 సంవత్సరానికిగానూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్‌టేబుల్‌ను విడుదల చేసింది. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఇప్పుడు పూర్తి షెడ్యూల్‌ను చూసుకోవాలని సూచించింది. షెడ్యూల్‌ను పూర్తిగా తేదీల వారీగా పరిశీలించుకోవాలని పేర్కొన్నది. తాజా టైమ్‌టేబుల్ ప్రకారం.. పదో తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సాగనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28 నుంచి మే 5వ తేదీ వరకు ఇంటర్నల్స్, ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

## 1,100 ఫైల్స్ దగ్ధం ..

**డేటా రికవరీ చేయడం కష్టం**

**కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ ఎంతో ముఖ్యం**

**నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై ప్రత్యేక బృందం**

ములుగు, ఫిబ్రవరి 21 : నాంపల్లి ఫోరెన్సిక్? సైన్స్? ల్యాబ్?లో ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 1,100 ఫైల్స్? దగ్ధం అయినట్లు నాగ్?పూర్? నుంచి వచ్చిన స్పెషల్? టీం గుర్తించింది. ఈ దగ్ధమైన ఫైల్స్?లోని డేటా రికవరీ కోసం ఆ బృందం ఎంతో తీవ్రంగా ప్రయత్నించింది. తాజాగా ఈ ఫైల్స్?లోని డేటా రికవరీ చేయడం కష్టమని ప్రత్యేక బృందం తేల్చి చెప్పింది. ఈ ఫోరెన్సిక్? సైన్స్? ల్యాబ్?లో వివిధ కేసుల దర్యాప్తులో ఎఫ్?ఎస్ఎల్? కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో వెంట్రుకలు, ఎలక్ట్రానిక్? డివైజ్?ల విశ్లేషణ, రక్తం, వేలిముద్రలు, బుల్లెట్లు, లేదా డీఎన్?ఏ నమూనాలు, ఆయుధాలు, డాక్యుమెంట్లు ఫోర్జరీ జరిగాయా లేదా ప్రతీది ఇతర అన్ని ఆధారాలను ల్యాబ్?లోనే పరిశీలించి నివేదికలు సిద్ధం చేస్తారు. ఈ ఆధారాలు ఎన్నో కోర్టు తీర్పుల్లో కీలకంగా ఉంటాయి. కానీ ఈ ప్రమాద ప్రభావం వల్ల కేసుల దర్యాప్తుపై ఎంత వరకు పడనుందనేది ఆందోళనకరమైన విషయం.

## విద్యుత్ సంస్థ నియామకాల్లో బిసి రిజర్వేషన్ల ఉల్లంఘన

**మార్చి 4న నేరుగా పరిశీలించాలని కమిషన్ నిర్ణయం**

హైదరాబాద్,ఫిబ్రవరి21 : రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్ మరియు ఎస్పీడీసీఎల్ సంస్థల నియామకాలలో రిజర్వేషన్ల ఉల్లంఘన జరుగుతుందని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం బిసి కమిషన్ దష్టికి తీసుకువచ్చింది. ఈ అంశంపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. ఇందులో భాగంగా మార్చి 4వ వారంలో విద్యుత్ సంస్థల కార్యాలయాలను సందర్శించి ఈ విషయంపై విచారణ నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలోని విద్యార్థుల వివరాల సేకరణ వేగవంతం చేయాలని కమిషన్ అధికారులకు సూచించింది. రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం శనివారం ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో చైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి, కమిషన్ మెంబర్ సెక్రెటరీ బాల మాయ దేవి, పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధికారులు డిప్యూటి డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కె. మనోహర్ రావు, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్ హాజరయ్యారు. సమావేశంలో కమిషన్ వివిధ అంశాలపై చర్చించింది.

## జ్వరంతో ఆస్పత్రికి వెళ్లగా శిశువు మరణం

**వైద్యుల నిర్‌క్ష్యంపై మండిపడ్డ కుటుంబం**

హైదరాబాద్,ఫిబ్రవరి21 : నగరంలోని ఓ ఆస్పత్రిలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఆరు నెలల శిశువు చికిత్స పొందుతూ మృతి చెందింది. అయితే సాధారణ జ్వరంతో ఆస్పత్రికి వెళ్లామని.. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ ప్రాణాలు పోయాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసుల కథనం మేరకు.. సన్ సిటీకి చెందిన దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు కాగా.. ఇటీవల బాబు జన్మించాడు. ఆరు నెలల వయసున్న బాబుకు స్వల్పంగా జ్వరం రావడంతో తల్లిదండ్రులు సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే జ్వరంతో వెళ్లిన బాబుకు.. వైద్యులు అత్యవసర సమయాల్లో ఇచ్చే ఇంజెక్షన్ ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంజెక్షన్ ఇచ్చిన కొద్ది నిమిషాల్లోనే పసికందు శరీరం రంగు మారిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రి యాజమాన్యం గడువు ముగిసిన మందులు ఇచ్చిందని, దీనివల్లే తమ బిడ్డ చనిపోయాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇద్దరు ఆడపిల్లల తర్వాత పుట్టిన బాబు కావడంతో అల్లారుముద్దుగా చూసుకున్నామని తల్లిదండ్రులు కన్నీరుమున్నీర వుతున్నారు.

# సంపాదకీయం

## నయా నియంతృత్వంలో ట్రంప్

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమనీ సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ పక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

# అతివపై అతి కిరాతక అఫ్‘గన్’



మతోన్మాదులు పాలించే చోట మహిళల మనుగడ నిత్యం నరకప్రాయమే. ఇప్పుడు అఫ్ఘానిస్థాన్ లోని తాలిబన్ల ఏలుబడిలో మహిళలపై కిరాతక చర్యలు కొనసాగుతున్నాయి. గతంలో మహిళల హింసను వ్యతిరేకిస్తూ చట్టాలు తీసుకొచ్చినప్పటికీ ఇప్పుడు అమలులోకి వచ్చిన కొత్త చట్టం ప్రకారం అత్యంత పైశాచికంగా మహిళలను శారీరకంగా, మానసికంగా హింసించే దారుణాలకు పాల్పడిన మగమహారాజులకు ఎలాంటి శిక్షలు లేకుండా మినహాయింపు కల్పించడం విచిత్రమే. ఎముకలు విరగకుండా భార్యను ఎంత హింసించినా నేరం కాదని వికృత గృహహింస చట్టాన్ని అఫ్గాన్ లోని తాలిబన్ ప్రభుత్వం తీసుకు రావడం నాగరిక సమాజం తలవంచుకుంటోంది. రక్తం చిందకుండా ఇంట్లో మగవారు వారిని భౌతికంగా ఎంత హింసించినా నేరం కాదట. ఒకవేళ అది నిరూపణ అయినా, గరిష్టంగా కేవలం 15 రోజులు మాత్రమే జైలుశిక్ష మొక్కుబడిగా ఉంటుంది. శిక్ష అమలులో కూడా వర్గాలవారీ పక్షపాతం కనిపిస్తోంది. ఈమేరకు నాలుగు వర్గాలుగా సమాజాన్ని విభజించారు. మతపరమైన పెద్దలు (ఉలమా), ఉన్నతవర్గం (అష్రఫ్), మధ్యతరగతి, దిగువతరగతి అనే నాలుగు వర్గాలను విభజించి దాని ప్రకారం శిక్ష అమలులో హెచ్చుతక్కువలు చూపించడం తాలిబన్ల పాలనా తీరు ఎలా ఉందో తెలుస్తుంది. ఒక మతాధికారి నేరం చేస్తే ఆయనకు సలహా ఇచ్చి పంపేస్తారు. అదే నేరానికి మధ్యతరగతి వ్యక్తి అయితే జైలుశిక్ష విధిస్తారు. -ూశ్రీంశీ =ముఃు - అమెరికా, యూరప్ పేచీ ఎటు తేలేను? -ూఃజవతీఱంవఎవత్ దిగువ తరగతి వారైతే శారీరక శిక్షతోపాటు జైలుశిక్ష కూడా అనుభవించక తప్పదు. 2009లో అప్పటి అఫ్గాన్ ప్రభుత్వం అమెరికా మద్దతుతో మహిళలపై హింసను వ్యతిరేకిస్తూ చట్టం తీసుకు వచ్చింది. ఇప్పుడు అమలు లోకి కొత్త చట్టం రావడంతో అప్పటి పాత చట్టం రద్దయిపోతుంది. తాలిబన్లు ఇప్పుడు అమల్లోకి తీసుకొచ్చిన కొత్త చట్టంపై ఎవరూ చర్చించినా నేరంగానే పరిగణిస్తామని కొత్తగా ఉత్తర్వు జారీ చేయడం మరీ ప్రమాదకరమైన చర్య. దీంతో ఈ చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడడానికి ప్రజలు భయపడుతున్నారని మానవ హక్కుల సంస్థలు చెబుతున్నాయి. ఈ కొత్త చట్టం అమలు కాకుండా అడ్డుకట్ట వేయాలని ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలను అఫ్గాన్ మానవ హక్కుల సంస్థ అభ్యర్థిస్తోంది. గతంలో కూడా తాలిబన్ల ప్రభుత్వం మహిళలకు వ్యతిరేకంగా అనేక ఆంక్షలతో చట్టాలు అమలు లోకి తెచ్చారు. 2022 డిసెంబరులో మహిళలకు ఉన్నత విద్యాభ్యాస హక్కును నిరాకరించారు. అఫ్గాన్ లోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాన్ని నిషేధించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే కాదు ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ నిషేధం అమలు చేశారు. అప్పటికే మహిళలకు సెకండరీ విద్యావకాశాలు మూసివేయడంతో మహిళల్లో నిరసన చెలరేగింది. మరిన్ని కనుగొనండి ఆహార ఉత్పత్తులు హోమ్ అప్లయెన్సెస్ వార్తల సబ్‌స్క్రిప్షన్-ూశ్రీంశీ =ముఃు - మాతృభాష.. కావాలి అమృతభాష 2001 కి ముందు ఐదేళ్ల పాటు అఫ్గానిస్థాన్‌ను తాలిబన్లు పాలించినప్పుడు కూడా మహిళలు అనేక దురవస్థలను ఎదుర్కొన్నారు. తాలిబన్లు అధికారంలో లేనప్పుడు మహిళలు మెరుగైన జీవితాలను గడిపేవారు. విద్యావకాశాలు లభించేవి. ప్రభుత్వ కార్యాలయాల్లోను, పార్లమెంట్‌లో కూడా వారికి ప్రాతినిధ్యం ఉండేది. అధికారం లోకి తిరిగి వచ్చిన తరువాత నుంచి మహిళలపై ఉక్కుపాదం మోపడం ఎక్కువైంది. ఇరాన్‌లో హిజాబ్ ధారణకు వ్యతిరేకంగా మహిళలు కొన్ని నెలలుగా వీరోచిత పోరాటం సాగించిన సంగతి తెలిసిందే. మన దేశంలో కూడా మహిళలపై వివక్ష చాలాచోట్ల సాగుతోంది. కేరళ లోని శబరిమలై ఆలయంలో మహిళలు ప్రవేశించ రాదన్న ఆంక్షలు ప్రస్తుతం వివాదంగా సాగుతున్నాయి. 2018లో శబరిమలై ఆలయంలోకి ఆంక్షలను ధిక్కరించి మొదటిసారి ప్రవేశించడానికి సాహసించిన కేరళ రాష్ట్ర మహిళా హక్కుల ఉద్యమకారిణి రెహనా పాతిమా చరిత్ర కెక్కిన సంగతి తెలిసిందే. అలాగే మహారాష్ట్ర లోని శనిసింగాపూర్ ఆలయంలోకి మహిళలు ప్రవేశించరాదన్న నిషేధంపై తృప్తి దేశాయ్ పోరాటం సాగించి విజయం సాధించారు. ఆధునిక ప్రజాస్వామిక రాజ్యాంగాలు స్త్రీ పురుషులిద్దరికీ సమాన ఓటు హక్కుతోపాటు అన్ని రంగాల్లోనూ ఒకే ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ ఇంట్లో, బయటా మగాధిపత్యమే మహిళను ఇంకా కట్టడి చేస్తూనే ఉంది. మరిన్ని కనుగొనండి టెక్ ట్రెండ్స్ తాజా వార్తలు వార్తా బులెటిన్-ూశ్రీంశీ =ముఃు - బాలికలకు శాపం.. ముందస్తు రుతుక్రమం-ూఃజవతీఱంవఎవత్ అఫ్గానిస్థాన్‌లో ఈ కట్టడి చట్టరూపంలో అమలవుతోంది. భర్త అనుమతిలేకుండా బంధువుల ఇంటికి కూడా భార్య వెళ్లడానికి వీలులేదు. అలా చేస్తే ఆమెకు మూడు నెలల వరకు జైలు శిక్ష విధిస్తారు. తనపై దాడి జరిగిందని కోర్టుకు వెళ్లి ఫిర్యాదు చేయడానికి కూడా ఆమె భర్త లేదా పురుష సంరక్షకుడు కోర్టులో ఆమెతోపాటు ఉండాలని తాలిబన్ల చట్టం నిర్దేశిస్తోందంటే పురుషాధిక్య ఉక్కుపాదం కింద మహిళ ఎలా తొక్కబడుతోందో గ్రహించాలి. మహిళను ఇంటికే పరిమితం చేసి పిల్లలను కనే యంత్రంగా మార్చడమే నేటి సమాజ న్యాయమా అన్న ప్రశ్న ఎదురవుతోంది. ఇస్లాం మత నియమాల ప్రకారం ప్రతి పురుషుడికి, మహిళకు సమానంగా అన్ని హక్కులు ఉంటాయని తాము నమ్ముతున్నట్టు పాకిస్తాన్, కతార్ పేర్కొంటున్నాయి. తాలిబన్ పాలకులకు ఇస్లాం గురించి తగిన పరిజ్ఞానం కానీ, మానవ హక్కుల స్పృహ గానీ బొత్తిగా లేదని విశ్వవిద్యాలయాలకు చెందిన కొంతమంది మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేమైనా ఇప్పుడు చట్టాల ఉక్కు చట్రంద్వారా మహిళల స్వేచ్ఛకు సంకెళ్లు వేయడం మంచి వాతావరణం కాదు. తాలిబన్ల దురహంకార, దురాగతాలను ఎదిరించే సింహాల్లా మహిళలు పోరాటం సాగిస్తేనే కొంతయినా మహిళలకు స్వేచ్ఛ లభిస్తుంది. ప్రగతి శీల ఉద్యమ కారిణుల నిరంతర పోరాటమే తక్షణ కర్తవ్యం. అంతర్జాతీయ సమాజం కూడా ఈ విషయంలో ప్రేక్షక పాత్ర వహించరాదు.

# ప్రధాని మోదీ రాజీపడ్డారు

### 18 రోజు వేచి ఉంటే ఏకపక్ష ఒప్పందం

### ట్రేడ్ డీల్ ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు

న్యూఢిల్లీ : అమెరికా విధించిన సుంకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత భారత్?తో కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికాతో ఏకపక్ష, భారత వ్యతిరేక వాణిజ్య ఒప్పందం చేసేందుకు కేంద్రం తొందరపడిందని ఆరోపించింది. తొందరపాటు అనేది దెయ్యం పని అని కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేడా విమర్శలు గుప్పించారు. ఫిబ్రవరి 2న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, వాషింగ్టన్‌కు అర్థరాత్రి ఫోన్ కాల్ ఎందుకు చేశారని నిలదీశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ‘అమెరికా సుప్రీంకోర్టు ట్రంప్ గ్లోబల్ టారిఫ్‌లను రద్దు చేసింది. భారత్ మరో 18 రోజులు వేచి చూసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. ఫిబ్రవరి 2న వాషింగ్టన్‌కు అర్థరాత్రి కాల్ ఎందుకు? సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఎందుకు ఆగలేదు? జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణే ప్రకటనలే కారణమా? జెఫ్రీ ఎఫ్?స్టీన్ ఫైళ్ల ప్రభావమా? గౌతమ్ అదానీకి సంబంధించిన అమెరికా క్రిమినల్ కేసా? లేక ఇవన్నీ కారణాలా? ఈ రోజు కాంగ్రెస్ వాదన సత్యమైంది. ప్రధాని నరేంద్ర మోదీ రాజీ పడ్డారు’ అని పవన్ ఖేడా ఆరోపించారు. అమెరికాతో కుదిరిన ఏకపక్ష వాణిజ్య ఒప్పందాన్ని మోదీ ప్రభుత్వం పునఃసమీక్షించాలని కాంగ్రెస్ నేత రణదీప్? సుర్జేవాల్ అన్నారు. అమెరికా కొత్తగా ప్రతిపాదించిన సుంకాల స్థిరత్వం, భారత్‌పై వాటి వర్తింపును ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ‘1977లో అమల్లోకి వచ్చిన ఐఈఈపీఏ కింద అధ్యక్షుడికి టారిఫ్‌లు విధించే అధికారం లేదని అమెరికా సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 122, 1962 ట్రేడ్ ఎక్స్‌పాన్షన్ యాక్ట్ సెక్షన్ 232, 1974 ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 కింద ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్‌లు భారత్‌కు వర్తించవని కనిపిస్తున్నాయి. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, ఈ సుంకాలు భారత్‌పై చట్టబద్ధంగా అమలవుతాయా? అమెరికా--భారత్ వాణిజ్య ఒప్పందం నిలబడుతుందా? రైతులు, చిన్న, మధ్యతరహా వ్యాపారులు, ఇంధన, డేటా నిపుణులు, ఆర్థికవేత్తలు వ్యతిరేకిస్తున్న ఈ ఒప్పందం నుంచి బయటకు రావడానికి మోదీ ప్రభుత్వం ధైర్యం చేస్తుందా?’ అని సుర్జేవాలా ప్రశ్నించారు. సెక్షన్ 122 (ట్రేడ్ యాక్ట్, 1974) ప్రకారం 150 రోజులపాటు మాత్రమే 10శాతం టారిఫ్ విధించవచ్చని సుర్జేవాలా తెలిపారు. తరువాత అమెరికా కాంగ్రెస్ ఆమోదం అవసరమని, ఇది తాత్కాలిక చర్య మాత్రమే అని అన్నారు. ఇక సెక్షన్ 232 (ట్రేడ్ ఎక్స్‌పాన్షన్ యాక్ట్, 1962) -- జాతీయ భద్రతా కారణాలతో మాత్రమే టారిఫ్ విధించాలని పేర్కొన్నారు. 270 రోజుల్లో అమెరికా వాణిజ్య శాఖ సమగ్ర దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని చెప్పారు. భారత ఎగుమతులు జాతీయ భద్రతకు ముప్పు కాదని వివరించారు. అలాగే సెక్షన్ 301 (ట్రేడ్ యాక్ట్, 1974) -- సంబంధిత దేశం అన్యాయ వాణిజ్య పద్ధతులు అనుసరించిందని దర్యాప్తు ద్వారా నిరూపించాలని చెప్పారు. భారత్‌పై అలాంటి దర్యాప్తు జరగలేదని ఆయన వివరించారు. ఇప్పుడు జాతీయ ప్రయోజనాలను రక్షించడానికి ప్రభుత్వం సిద్ధమా? అని సుర్జేవాలా ప్రశ్నించారు.ట్రంప్ సుంకాలను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ప్రశంసించారు. ట్రంప్ మొత్తం టారిఫ్ వ్యూహాన్ని కొట్టివేసిన అమెరికా సుప్రీంకోర్టుకు అభినందనలు తెలిపారు. కోర్టు భావజాల పరమైన నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుంటే 6-3 తీర్పు అద్భుతమైన, స్పష్టమైన నిర్ణయని పేర్కొన్నారు.


## మీరే నాకు జీతం ఇస్తున్నారు సార్..

### సుందర్ పిచాయ్‌తో యూట్యూబర్ సరదా ముచ్చట

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 : దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ‘ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026’లో ఓ యూట్యూబర్ కు సర్ ప్రైజ్ ఎదురైంది. ఏకంగా గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ పక్కన కూచునే అవకాశం దక్కింది. తన సీటుకు రెండు సీట్ల అవతల ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన వ్యక్తి కూర్చోవడంతో ఆ యూట్యూబర్ సంతోషం మామూలుగా లేదు. తిన్నగా ఆయన వద్దకు వెళ్లి ‘నమస్తే సార్.. మీరే నాకు నెలనెలా డబ్బులు ఇస్తున్నారు’ అంటూ పలకరించాడు. దీనికి ఆశ్చర్యపోయిన సుందర్ పిచాయ్.. అదెలాగని ప్రశ్నించగా తానో యూట్యూబర్ నని, నెలనెలా యూట్యూబ్ నుంచి ఆదాయం పొందుతున్నానని చెప్పడంతో ఆయన కూడా నవ్వేశారు. అనంత్ లధా అనే యూట్యూబర్ కు ఎదురైందీ అనుభవం. ఈ విషయాన్ని ఆయన తన ఎక్స వేదికగా పంచుకోవడంతో ఆ పోస్టు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చార్టర్డ్ అకౌంటెంట్ నుంచి యూట్యూబర్ గా మారిన అనంత్ లధా.. ‘ఇన్వెస్ట్ ఆజ్ ఫర్ కల్’ అనే ప్లాట్‌ఫారమ్ నడుపుతున్నారు. ఏఐ సదస్సులో సుందర్ పిచాయ్‌తో కలిసి దిగిన సెల్ఫీని షేర్ చేస్తూ తన ‘ఫ్యాన్ బాయ్’ మూమెంట్ గురించి ఎక్స్ లో పోస్ట్ చేశారు. సదస్సులో సుందర్ పిచాయ్ పక్కనే కూర్చునే అవకాశం రావడంతో అనంత్ ఆయనతో మాటలు కలిపానని చెప్పారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు సుందర్ పిచాయ్ సింప్లిసిటీని మెచ్చుకుంటూ కామెంట్లు పెడుతున్నారు. “బిజీ షెడ్యూల్ లోనూ సామాన్య వ్యక్తులతో ఆయన మాట్లాడే విధానం అద్భుతం” అని ఒకరు, “తర్వాతి వంతు జుకర్ బర్గ్ లేదా ఎలాన్ మస్క్ అనుకుంటా.. వారు కూడా మీకు డబ్బులు ఇస్తారుగా!” అంటూ మరొక నెటిజన్ చమత్కరించారు.

# సంసార బంధ విముక్తి

‘కృష్ణుని చింతించే వాఁడు సంసారబంధం నుంచి విముక్తుడు అవుతాడ’ని పై ఉపనిషత్ వాక్యానికి భావం. కుచేలుడు దారి పొడవునా కృష్ణుడి గురించి చింతించినందుకు సంసారం బంధంగా పరిణమించిన దురవస్థ దూరమైంది. చాలినంత డబ్బు లేనప్పుడే సంసారం బంధంగా మారుతుంది కదా! కుచేలుడు గర్భ దరిద్రుడు. (గోపాలతాపిన్య ఉపనిషత్) ‘కృష్ణుని చింతించే వాఁడు సంసారబంధం నుంచి విముక్తుడు అవుతాడ’ని పై ఉపనిషత్ వాక్యానికి భావం. కుచేలుడు దారి పొడవునా కృష్ణుడి గురించి చింతించినందుకు సంసారం బంధంగా పరిణమించిన దురవస్థ దూరమైంది. చాలినంత డబ్బు లేనప్పుడే సంసారం బంధంగా మారుతుంది కదా! కుచేలుడు గర్భ దరిద్రుడు. సంసారం నడవటం సాధ్యం కాలేదు. భార్య ‘అపరిచితులనైనా ఆదుకునే కృష్ణ భగవానుడు మీరు అడిగితే లేదంటాడా! నిశ్చల భక్తితో సేవిస్తారే! ఎంతో కొంత సంపద అనుగ్రహించడా! ఆయన వద్దకు వెళ్లిరమ్మ’ని కోరింది. సరే మంచిదని ‘ఏదో ఒక కానుక తీసుకుపోవాలి. చిన్ననాటి స్నేహితుడు కదా!’ అన్నాడు. ‘కృష్ణుని హోదాకు తగ్గవి ఇంట్లో ఏమీ లేవు’ అంటూనే ఆమె కొన్ని అటుకులు చిరుగుల ఉత్తరీయం కొసకు ముడివేసింది. ఉత్సాహంతో కుచేలుడు ద్వారక చేరుకున్నాడు. వైభవంగా సమస్త ఐశ్వర్యాలతో తులతూగే శ్రీకృష్ణుణ్ని దర్శించుకున్నాడు. చిరిగిపోయిన దుస్తులతో, ఎముకల గూడు లాంటి శరీరంతో ఉన్న కుచేలుడిని చూసి కృష్ణుడు హంసతూలికా తల్పం పై నుంచి గబుక్కున దిగి ఎదురు వచ్చి ఎంతో ప్రేమతో కౌగిలించుకొని లోనికి తీసుకెళ్లాడు. చిన్ననాటి ముచ్చట్లు రాత్రి పొద్దుపోయే వరకు చెప్పుకొని వారిద్దరూ మురిసిపోయారు. ‘నాకోసం ఏం తెచ్చావు?’ అంటూ కృష్ణుడు ప్రేమతో అడిగాడు. కుచేలుడు అటుకులు ఇవ్వడానికి జంకితే గమనించి తానే అతని ఉత్తరీయపు కొస ముడి విప్పాడు.



ఆధ్యాత్మికం

# వలస కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**• పట్టించుకోని యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు • ఇటుకల బట్టీలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ వి. భవాని**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని ఇటుక బట్టిలలో పనిచేస్తున్న వలస కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని లేనిపక్షంలో యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి. భవాని హెచ్చరించారు. వలస కార్మికుల జీవన స్థితిగతులు, జీతభత్యాలు, కనీస సౌకర్యాల కల్పన పై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి. భవాని శనివారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని వి.ఎస్.ఆర్ ఇటుక బట్టిలలో తనిఖీలు నిర్వహించారు.వలస కార్మికులకు అందిస్తున్న సౌకర్యాలపై అందిన ఫిర్యాదు మేరకు ఆకస్మిక తనికి చేసి వసతులు సరిగా లేవని యాజమాన్యం పై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాఘవపూర్ గ్రామంలోని వి.ఎస్.ఆర్ ఇటుక బట్టి ని సందర్శించిన జిల్లా జడ్జి అక్కడ పనిచేస్తున్న కార్మికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్మికులకు కల్పిస్తున్న వసతులు, తాగునీరు, విద్యుత్, నివాస ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలను పరిశీలించారు.అలాగే కార్మికులకు చెల్లిస్తున్న కూలీ వివరాలు, ఉపాధి పరిస్థితులు, పని గంటలు వంటి విషయాలపై సమగ్రంగా ఆరా తీశారు. కార్మికుల సంక్షేమం కోసం అవసరమైన సూచనలు కూడా చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా లేవని, స్త్రీలకు పురుషులకు ఒకే చోట స్నానపు గదులు ఉండడం, వలస కూలీలు నివసించే గదులలో సరియైన వెంటిలేషన్ లేకపోవడం, వలస కూలీల పిల్లల కొరకు పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల విషయంలో యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి వారం రోజుల్లో వలస కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని లేనియెడల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక , రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఘనంగా ఫ్రూట్స్ డే వేడుకలు






**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పట్టణ కేంద్రంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో ఫ్రూట్స్ డే వేడుకలు అట్టహాసం గా నిర్వహించబడినవి. ఈవేడుకలను నూతనం గా ఎన్నుకోబడిన మున్సిపల్ చైర్మన్ తునం శ్రవణ్ కుమార్ మరియు వైస్ చైర్మన్ సామ రజిని రాజశేఖర్లు ప్రారంభించారు. కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 102 రకాల పండ్లను ఒకే వేదిక మీద ప్రదర్శించడం అందులో ఇంటర్నేషనల్ ఫ్రూట్స్ కూడా ఉండడం అభినందనీయం అన్నారు. ప్రకృతి మనకు యిచ్చిన అపురూపవరం పండ్లు అని రోజువారి ఆహారం లో పండ్లు తీసుకోవడం వలన విటమిన్లు ఖనిజాలు పీచు పదార్థాలు లభించి గుండె జబ్బులు క్యాన్సర్ వంటి జబ్బులు దరి చేరవు అన్నారు. కరెస్పాండెంట్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా సీజన్లలో లభించే పండ్లను తినడం తరతరాలుగా వస్తున్న ఆరోగ్య అలవాటు అన్నారు. కానీ మారుతున్న సమాజం లో పిల్లలు జంక్ ఫుడ్ కి అలవాటై పండ్ల కు దూరం అవుతున్నారు. దాన్ని నివారించడానికి ఈ ఫ్రూట్స్ డే ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పండులో ఉన్న విటమిన్స్ మినరల్స్‌తో పాటు ఆ పండు తింటే శరీరంలో ఏ భాగానికి ఉపయోగం అనే వివరాలన్నీ చార్ట్ రూపం లో ప్రదర్శించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్స్ నాగిరెడ్డి సంపత్ సునీత ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు ఉపాధ్యాయులు తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.







# ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు

**● హాల్ టికెట్లు వెంటనే జారీ చేయాలి ● ఎబివిపి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విద్యను వ్యాపారంగా మార్చి హాల్ టికెట్లు ఆపడం అన్యాయమని తక్షణమే జారీ చేయాలని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఇంటర్ పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లను ఇటీవలే విడుదల చేసింది. పరీక్షలు ఫిబ్రవరి 25/26 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కానీ, ప్రైవేట్ మరియు కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఫీజు ఆలస్యం, అదనపు ఫీజులు వసూలు చేయడం వంటి కారణాలతో వందలాది మంది విద్యార్థుల హాల్ టికెట్లను ఇంకా జారీ చేయకుండా ఆపేస్తున్నారు.ఇది విద్యార్థుల హక్కులకు, వారి భవిష్యత్తుకు తీవ్ర భంగం కలిగిస్తోంది. ఇంటర్ బోర్డు హాల్ టికెట్లను కళాశాల లాగిన్లలో అందుబాటులో ఉంచినా, తల్లిదండ్రుల వాట్సాప్కు పంపినా కొన్ని కళాశాలలు వాటిని విద్యార్థులకు అందజేయడం లేదు. ఫలితంగా సుమారు 300 మందికి పైగా విద్యార్థులు పరీక్షలు రాయలేకపోతారనే ఆందోళనలో ఉన్నారు.ఇది విద్యను వ్యాపారంగా మార్చి, విద్యార్థులను బెదిరించే, బ్లాక్మెయిల్ చేసే చర్యగా మారింది. ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు తక్షణమే అన్ని హాల్ టికెట్లను విద్యార్థులకు అందజేయాలి. ఫీజు ఆలస్యం పేరుతో హాల్ టికెట్లు ఆపడం కఠినంగా నిషేధించాలి.రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు ఇలాంటి కళాశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలి. అవసరమైతే లైసెన్సు రద్దు చేయాలి. హాల్ టికెట్లు రాని విద్యార్థులకు ప్రత్యేక అవకాశం కల్పించి, పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి. విద్య అనేది హక్కు వ్యాపారం కాదు. విద్యార్థుల ఏడాది కష్టాన్ని, భవిష్యత్తును బలిచేసే చర్యలను ఏబీవీపీ ఖండిస్తుంది. తక్షణమే సమస్య పరిష్కారం కాకపోతే, పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు చేపట్టవలసి వస్తుందన్నారు.




# రాష్ట్ర స్థాయి కుంగ్ పూ కరాటే పోటీల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**ధర్మపురి, ఫిబ్రవరి 21, (ది క్రైమ్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రాగన్ స్వార్డ్ కుంగ్ పూ అకాడమీ ఆధ్వర్యంలో మార్చి 8వ తేది నుంచి ధర్మపురి పట్టణంలోని అమ్మ గార్డెన్స్ లో జరుగనున్న రాష్ట్రస్థాయి కుంగ్-పూ మరియు కరాటే పోటీల పోస్టర్ ను మంత్రి లక్ష్మణ్ కుమార్ శనివారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఒలంపిక్ లో బంగారు పతాకాలు సాధించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలో రాష్ట్రస్థాయి క్రీడలు జరుగనుండడం అభినందనీ యమన్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకుడు కస్తూరి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 700 మందికి పైగా క్రీడకారులు టోర్నమెంట్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భాదినేని రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేబుల్ ఆపరేటర్ నుంచి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్

**- పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కేబుల్ ఆపరేటర్ల హవా ....**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కేబుల్ ఆపరేటర్ లు విజయడంకా మోగించారు. పట్టణంలో 30 సంవత్సరాల నుండి కేబుల్ ఆపరేటర్ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న కేబుల్ ఆపరేటర్లకు మున్సిపల్ ఎన్నికల్లో అదృష్టం వరించింది. కేబుల్ ఆపరేటర్లుగా సేవలందిస్తున్న వారి పరిధిలో ఉన్న వార్డులో రిజర్వేషన్ అనుకూలించడంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో 21వ వార్డు నుంచి పోటీచేసి విజయం సాధించిన నుగిళ్ళ మల్లయ్య ను పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ పదవి వరించింది.24వ వార్డు నుంచి పోటీ చేసిన కొట్టే స్వరూప సదానందం సిటీ కేబుల్ ఎండి, కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు.గెలుపొందిన ఇద్దరూ కేబుల్ వృత్తిని నమ్ముకొని అంచలంచలుగా ఎదిగి ఈరోజు వారి ఉన్నత స్థానానికి రావడంతో కేబుల్ ఆపరేటర్లు అంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నుగిళ్ళ మల్లయ్య ను సిటీ కేబుల్ ఎండి కొట్టే సరూప సదానందం ను కేబుల్ ఆపరేటర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ, గ్రామీణ కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తాను..

**- మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ...**



**జమ్మికుంట ఫిబ్రవరి 21 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెంలో ఉన్న గ్రామ దేవతలను శుక్రవారం రోజున జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) స్థానిక కౌన్సిలర్స్ పొనగంటి రాము, పొన్నగంటి విష్ణు, తిరుపతి లతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను స్థానిక కౌన్సిలర్లు నా దృష్టికి తీసుకొచ్చారని వాటిని తొందర్లోనే పరిష్కరిస్తామని జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. మోత్కులగూడెం పరిధిలో గల మూడు వార్డు పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి అన్నివేళలా అందుబాటులో ఉంటానని, అన్ని వార్డులలో స్థానిక కౌన్సిలర్స్ సహకారంతో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టాస్క్ సెంటర్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోందని, ఆర్టిసి బస్ డిపో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. జావా వెబ్ డెవలప్‌మెంట్, పైథాన్, సీ, సీం, హెచ్‌టిఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్, టాలీ విత్ జీఎస్టీ, మెడికల్ కోడింగ్ & బిల్లింగ్, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని మరింత సమాచారం కోసం 90595 06807 నంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజ్యసభ ఎంపీల్లో బీసీలకు అవకాశం కల్పించాలి

**- బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించి తెలంగాణలో భర్తీ చేయనున్నా రాజ్యసభ సీట్లల్లో ఒకటి బీసీలకు ఇవ్వాలని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మెన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. రాష్టంలో అత్యధిక జనాభా కలిగిన వెనుకబడిన వర్గాల వారికి సరైన న్యాయం చేయాలని, అధికారంలో ఉన్నా లేకున్నా అనునిత్యం కాంగ్రెస్ పార్టీకి నమ్మినబంటులాగా బీసీలకు చేదోడు వాదుడుగా ఉంటును బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, టీజీ ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ కి కేటాయించాలని ఏఐసీసీ పెద్దలను కోరారు. తెలంగాణ నుంచి భర్తీ చేసే రెండు రాజ్యసభ సీట్లలను, తెలంగాణ వారికే కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానంకి విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

● భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలి

● బ్రహ్మోత్సవాలు పూర్తి అయ్యే వరకు జిల్లా అధికారులు అందుబాటులో ఉండాలి







**ధర్మపురి, ఫిబ్రవరి 21, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చె భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, బ్రహ్మోత్సవాలు పూర్తి అయ్యే వరకు జిల్లా అధికారులు అందుబాటులో ఉండి ప్రత్యేక పర్యవేక్షణలో ఉండాలని మంత్రి అడ్లూరి అధికారులను ఆదేశించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శనివారం పట్టణంలో ని ఓల్డ్ టిటిడి ధర్మశాలలో ప్రభుత్వ అధికారులు, నాయకులతో సమీక్ష సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా గోదావరి నదిలో పారిశుధ్య పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తాగునీటి విషయంలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కల్యాణం జరిగే చోట ఉన్న పోల్స్ తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆర్టీసీ బస్సులు రాత్రి, పగలు తేడా లేకుండా అందుబాటులో బస్సులు నడిపించాలని మంత్రి ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు అవసరమైన నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాలు పూర్తి అయ్యే వరకు జిల్లా అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు. వచ్చే ఏడాది జరిగే పుష్కరాలకు ప్రభుత్వం ఇప్పటి నుంచే కసరత్తు చేస్తోంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మేడారం జాతరకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశారని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు సైతం నిధుల విడుదలకు ప్రణాళిక సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలను విజయం చేయడానికి సలహాలు సూచనలు చేయాలని మంత్రి అధికారులను కోరారు. ధర్మపురి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నానని మంత్రి తెలిపారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీఈడీ డీఈడీ కళాశాల ఏర్పాటు చేస్తానని మంత్రి అడ్లూరి తెలిపారు. ఎస్సీ ఎస్టీ వర్గాలను విద్యా వంతులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి తెలిపారు. అనంతరశీ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జరిగే పుష్కరాలకు బ్రహ్మోత్సవాలు సెమీ ఫైనల్ గా భావించాలని కలెక్టర్ అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ గోదావరి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్ లతో పాటు ఎన్ ఎస్ ఎస్ మరియు ఎన్ సీసీ వాలింటర్ల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. బాలింతలు చిన్నారులకు పాలు ఇవ్వడానికి ఫీడింగ్ రూంలు ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ మాట్లాడుతూ ఈసారి బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరు అవుతారని అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు లక్ష మందికి అన్నదానం చేయడానికి వ్యాపారులు ముందుకు వచ్చారని తెలిపారు. తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 350 మంది పోలీసులతో బందో బస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. వీరు ఆలయం, గోదావరి నది తదితర ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం 70 కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తామని ఎస్పీ తెలిపారు. షీ టీంతో పాటు ప్రత్యేక పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ మాట్లాడుతూ ధర్మపురి ప్రజలు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సహాయం అందిస్తారని ఇదే పద్ధతి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

# చర్మవ్యాధులతో భయంకరంగా వీధి కుక్కలు

◆ అరికట్టే బాధ్యత ఎవరిది? ◆ ఆందోళనలో ప్రజలు ◆ పట్టించుకోని పాలకవర్గాలు ◆ కనిపించని నివారణ చర్యలు

◆ చర్మవ్యాధులతో భయంకరంగా తిరుగుతున్న వీధి కుక్కలపై ది క్రైమ్ న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం....





**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** కుక్క మనిషిని కరిస్తే వార్త కాదు... మనిషి కుక్కను కరిస్తే వార్త అనేది జర్నలిజంలో నేర్పే మొదటి పాఠం. కానీ ప్రస్తుతం కుక్క కాటు వార్తలే ప్రధాన శీర్షికలవుతున్నాయి . కుక్క కాటు బ్రేకింగ్ న్యూస్ లు, ప్రధాన హెడ్డింగ్ వార్తలు లేని రోజంటూ ఉండడం లేదంటే పరిస్థితి ఎలా దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. రేబిస్ వ్యాక్సిన్ కొరకు బాధితులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో బారులు తీరుతున్నారు. దొరికితే అదృష్టంగా భావిస్తున్నారు.

పెద్దపల్లి జిల్లాలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్ళినా సరే చర్మవ్యాధులతో జుట్టు మొత్తం ఊడిపోయి, గాయాలతో రక్తాలు కారుతూ భయంకరంగా తిరుగుతున్న వీధి కుక్కలే దర్శనమిస్తున్నాయి.

వీటి ఆకారాలను చూసి చిన్న పిల్లలు జడుసుకుంటున్నారు. వృద్ధుల సైతం వీధుల్లోకి వెళ్లాలంటే భయపడుతున్నారు. రోడ్లమీద మనుషులు దర్జాగా నడిచే రోజులు పోయి కుక్కలు హుందాగా, గుంపులు గుంపులుగా తిరిగే రోజులు దాపరించాయి.

చర్మవ్యాధులతో జుట్టు మొత్తం ఊడిపోయి, పెద్ద పెద్ద గాయాలతో రక్తం కారతూ భయంకరంగా కనిపిస్తున్న కుక్కలు రోడ్లమీద స్వైర విహారం చేస్తూ తిరుగుతుండడంతో జనాలు గడప దాటి బయటకు రావాలంటేనే ముందుగా కుక్కల గురించే ఆలోచిస్తున్నారు. ఇంతకీ వీటి నిర్మూలన బాధ్యత ఎవరిది? పంచాయతీరాజ్ శాఖదా? లేక పశు సంవర్ధక శాఖదా? అన్న ప్రశ్న ఇప్పుడు సామాన్యులకు అర్థం కావడం లేదు. పట్టించుకోని పాలకవర్గాలు. నాయకులకు ఓటు మీద ఉన్న సోయి కాటు మీద ఉన్నట్టు కనబడడం లేదు. వీధి కుక్కలను అరికట్టడంలో నూతన పాలకవర్గాలు ఆలోచించడం లేదు. చర్మవ్యాధులతో భయంకరంగా తిరుగుతున్న వీధి కుక్కలకు స్టెరిలైజేషన్,వ్యాక్సినేషన్ చేయాల్సిన బాధ్యత ఎవరిది? ఇది మా పరిధిలోకి రాదు అని ఎవరికి వారే సమాధానం ఇచ్చుకుంటున్నారు. ఇలా విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలతో మనుషులకు కూడా చర్మవ్యాధులు సోకే ప్రమాదం ఉందంటూ జనాలు భయపడుతున్నారు. ఏది ఏమైనా చూస్తున్నాం.. గమనిస్తున్నాం.. పరిశీలిస్తున్నాం..లాంటి చవక బారు మాటలను పక్కనపెట్టి సమస్య మరింత తీవ్రం రూపం దాల్చకముందే పరిష్కార మార్గాన్ని చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా.. సీఎం సహాయనిధి

### - రెండు లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**రామగిరి,ఫిబ్రవరి 20(ది క్రైమ్ న్యూస్):–** మంథని నియోజకవర్గం మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన అమ్మకుంటి హారిక కి తెలంగాణ రాష్ట్ర ఐటిడ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రెండు లక్షల ఎల్ఓసీ మంజూరు చేసి ఇప్పించారు.మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన అమ్మకుంటి హారిక కి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ ద్వారా అనారోగ్య వైద్య చికిత్సకి సంబంధించి వీరికి రెండు లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.అమ్మకుంటి హారిక కి వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల ఎల్ఓసీ మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు.

# బైక్ అదుపుతప్పి బావిలో పడి వ్యక్తి మృతి

**భూపాలపల్లి /కాటారం/ ఫిబ్రవరి - 21: ( ది క్రైమ్ న్యూస్):** కాటారం మండలం గుమ్మల్లపల్లి సమీపంలో విలాసాగర్– గుమ్మల్లపల్లి రహదారిపై శుక్రవారం రాత్రి బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన ప్రమాదంలో మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన సూరం తిరుమల్ రెడ్డి (42) అనే వ్యక్తి మృతి చెందాడు..గూడూరు గ్రామానికి చెందిన వేము నూరి అరుణ్ కుమార్ తన మేనమామ అయిన తిరుమల్ రెడ్డి తో బైక్ పై మంథనికి వెళ్లి న్యాయవాదితో భూతగాధ విషయమై మాట్లాడి తిరిగి వస్తుండగా బైక్ అదుపుతప్పి కిందికి దూసుకెళ్లింది.. అరుణ్ బైక్ నడుపుతుండగా వెనకాల కూర్చున్న తిరుమల్ రెడ్డి ఎగిరిపడి పక్కనే ఉన్న బావిలో పడ్డాడు.. అటు పక్కన పడిన అరుణ్ కుమార్ స్పృహ కోల్పోయాడు.. గంటన్నర తర్వాత వచ్చిన అరుణ్ తమ కుటుంబ సభ్యులకు వివరాలు చెప్పాడు.. దీంతో కుటుంబ సభ్యులు బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని చూడగా తిరుమల్ రెడ్డి బావిలో పడ్డట్లు గుర్తించారు.. అర్ధరాత్రి వరకు బావిలో శవ మై తేలాడు.. మృతుడి తల్లి బుచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుంది.. ఆకుల శ్రీనివాస్ సబ్ ఇన్స్పెక్టర్ కాటారం.?

# మంత్రి రాజీనామా చేయాలి.. విమాన ప్రమాదంలో అజిత్‌పవార్ మృతిపై రోహిత్ పవార్..!

**ఢిల్లీ:** విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించిన ఘటనపై దర్యాప్తు పూర్తయ్యేవరకు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తన పదవికి రాజీనామా చేయాలని.. అజిత్ పవార్ మేనల్లుడు, శరద్‌పవార్ ఎన్సీపీ వర్గం ఎమ్మెల్యే రోహిత్ పవార్ డిమాండ్ చేశారు. దర్యాప్తు పారదర్శకంగా జరగాలంటే పౌరవిమానయాన మంత్రి రాజీనామా చేయాలని అన్నారు. శనివారం మధ్యాహ్నం శరద్‌పవార్ నివాసంలో రోహిత్ పవార్ మీడియాతో మాట్లాడారు. ప్రమాదానికి గురైన ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్‌కు ఉన్న రాజకీయ, ఆర్థిక సంబంధాల పాత్ర ఇందులో ఏమైనా ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తంచేశారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశానని చెప్పారు. ఆ లేఖ మరో కాపీని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కూడా పంపినట్లు తెలిపారు.

# సైన్స్ ఎక్స్ పోలో ప్రతిభ కనబరిచిన గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నో స్పార్క్ 2కే26, జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియంలో భాగంగా వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు తయారు చేసినటువంటి "స్మార్ట్ డస్ట్ బిన్ " అనే ప్రయోగానికి మూడవ బహుమతి రావడం జరిగింది. ఈ ప్రయోగంలో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులను గీతాంజలి హైస్కూల్ కరెస్పాండెంట్ రేపాల రజిత, అకాడమిక్ డైరెక్టర్ రేపాల రోహిత్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

### - సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్యారావు



**తిమ్మాపూర్, ఫిబ్రవరి 21(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రభుత్వ పాఠశాల,గుండ్లచేరుపల్లి పాఠశాలల్లో శనివారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. మాజీ వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి శ్రీనివాస్ రావు, వార్డు సభ్యులతో కలిసి స్థానిక సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్యారావు హాజరై విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలపై చర్చించి మధ్యాహ్న భోజనంలో నాణ్యతను మెరుగుపర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూ ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దేందుకు పాటుపడాలని తల్లిదండ్రులను కోరుతూ నుస్తులాపూర్, గుండ్లచెరుపల్లి పాఠశాలల అభివృద్ధికి ముందుండి కృషి చేస్తానని సర్పంచ్ సంధ్యారావు హామీ ఇచ్చారు. రామకృష్ణ కాలనీ సర్పంచ్ గుజ్జులు శ్వేత ప్రణీత్ రెడ్డి, వార్డు సభ్యులు స్వరూప కొండయ్య, నఘ్మా నౌషీన్ నిసార్, విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశంలో పాల్గొన్నారు.

# ధర్మపురి బ్రహ్మోత్సవాలకు మంత్రిని ఆహ్వానించిన ఆలయ అధికారులు



**ధర్మపురి, ఫిబ్రవరి 21,(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లాలో ని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆహ్వానించారు. ఈ నెల 27-02-2026 నుండి 11-03-2026 బుధవారం వరకు నిర్వహించబడే బ్రహ్మోత్సవాల కు రావలసిందిగా కోరుతూ శనివారం ధర్మపురి లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని దేవస్థానము కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ మరియు సభ్యులు వేదపండితులు అర్చకులతో కలిసి ఆహ్వానం తో పాటు స్వామి వారి శేష వస్త్ర ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు బొల్లారం పోచయ్య, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్వామి వారి ఆలయం వద్ద నూతన ఫౌంటెన్ లైటింగ్‌ను ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి





**ధర్మపురి, ఫిబ్రవరి 21, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఫౌంటెన్ ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మీడియా తో మాట్లాడుతూ ఈనెల 27వ తేది నుంచి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతుండగా నూతనంగా ఏర్పాటు చేసిన పౌంటెన్ ప్లాంట్ ను లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈఓ శ్రీనివాస్ తో పాటు ఆలయ అర్చకులు ధర్మకర్తల మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాటి ఇందిరమ్మ రోజులు చూపిస్తున్న రేవంత్ సర్కార్...

- తండ్రి పేరు పెట్టుకోవడం కాదు పేరు ఎలా వచ్చిందో ఆలోచించాలే
- అధికారం మారితే ఊసరవెల్లిలా పోలీసులు దిగజారిపోతుండ్లు
- కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్న సింగరేణి అధికారులు
- బాల్క సుమన్‌కు తెలంగాణ ప్రజలు అండగా నిలుస్తరు
- క్యాతన్‌పెల్లి ఘటనపై రాహుల్ గాంధీ జవాబు చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**రామగిరి, ఫిబ్రవరి 20(ది క్రైమ్ న్యూస్):-** ఆనాడు రాజ్యాంగాన్ని అవమానపర్చిన ఇందిరమ్మ రోజులను మళ్లీ సీఎం రేవంత్ సర్కార్ చూపిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 11వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ భీమా గౌడ్ కుటుంబసభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్‌తో కలిసి ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాతన్ పల్లిలో మెజార్టీ సాధించి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారాన్ని సీఎం, స్థానిక ఎమ్మెల్యేలు కుట్ర పూరితంగా అడ్డుకున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం పట్టుకుని సంవిధాన్ బచావో అంటూ దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో ఉన్న రేవంత్‌రెడ్డిని తీసుకువచ్చి సీఎం చేశారని, ఆయన వెంట ఎమ్మెల్యే వివేక్ తిరుగుతూ దొంగలా మారాడని విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే తన పేరు వెనుక తండ్రి పేరు పెట్టుకోవడం కాదని, ఆ పేరు ఎలా వచ్చిందని ఆలోచన చేయాలన్నారు. ఆయన తండ్రికి గుడిసెల వెంకటస్వామి అని పేరు వస్తే ఈయన మాత్రం గుడిసెలు తొలగిస్తున్నాడని విమర్శించారు. దొంగ కేసుల్లో ఉన్న రేవంత్‌రెడ్డి వెంట తిరుగుతూ స్థానిక ఎమ్మెల్యే దొంగలాతయారవుతున్నాడనడానికి క్యాతన్‌పల్లిలోని భూమన్న ఇంటిని చూస్తేనే అర్థం అవుతుందన్నారు. భయపెట్టడం, ప్రతీకార చర్యలకు పాల్పడటం సరికాదన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. అధికారం మారితే పోలీసుల్లో మార్పు వస్తుందని, ఊసరవెల్లిలా పోలీసులు దిగజారి ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే సింగరేణి అధికారులు సైతం కాంగ్రెస్ కండువాలు కప్పుకుని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏ పని చెప్పితే ఆ పని చేస్తున్నారని, వాళ్లను ఏనాటికి వదిలిపెట్టేది లేదన్నారు. ప్రజాసంక్షేమం, సుభిక్షమైన తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని, పదేళ్ల కాలంలో ఏనాడు ప్రజలను ఇబ్బంది పెట్టలేదన్నారు. అధికారం ఉందికదా అని ఏమైనా చెయవచ్చునుకోవద్దని, లక్షలాది మందిగా తరలివస్తామని ఆయన హెచ్చరించారు. క్యాతన్‌పల్లిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న విషయాన్ని రాహుల్ గాంధీ కళ్లు తెరిచి చూడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ ప్రజలంతా అండగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుకు కట్టుబడి ఉన్న సీపీఐ పార్టీ పోరాట పటిమకు నిదర్శమని ఆ పార్టీనాయకులను ఆయన అభినందించారు.

# నిరుపేదలకు వరంలా ముఖ్యమంత్రి సహాయ నిధి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, ఫిబ్రవరి 21(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 23వ విడతలో మండలంలో 90 మంది లబ్ధిదారులకు మంజూరైన 23,95,500 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేడు అందజేశామన్నారు.యూరియా అధికంగా వాడితే అధిక దిగుబడి వస్తుందనేది అపోహ మాత్రమేనని,మోతాదుకు మించి వాడితే నాణ్యత తగ్గి పంటతో పాటు ప్రజారోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని,రైతులను చైతన్యపరుస్తూ ప్రత్యామ్నాయ సేంద్రీయ ఎరువుల వాడకంపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయశాఖ సన్నద్ధం కావాలన్నారు. యూరియా సమస్య దేశవ్యాప్తంగా మారిందని బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు యూరియాకు కృత్రిక కొరత సృష్టిస్తున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గత పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇంటిని నోచుకోని నిరుపేదలు కాంగ్రెస్ పాలనలో సొంతింట కలను సాకారం చేసుకోగా మండలంలో తొలి విడతలో 850 ఇండ్లు మంజూరై 90 శాతం నిర్మాణాలు జరిగాయని,రానున్న రోజుల్లో గృహ ప్రవేశాలకు ఇందిరమ్మ ఇళ్లు సిద్ధం కానున్నాయన్నారు. ఎంపీడీవో వి. వరలక్ష్మి, ఇంచార్జీ తహసీల్దార్ నరేందర్, ఎంపీవో సతీష్ రావు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, పార్టీ సర్పంచులు ఎడ్ల సత్యనారాయణ, బుర్ర శ్రీధర్ గౌడ్, నాయకులు తాళ్ళపల్లి సంపత్ గౌడ్, మడుపు ప్రేమ్ కుమార్, కొత్తకొండ శంకర్, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య, గోపు శ్రీనివాస్ రెడ్డి, కనకం కుమార్,నాగిశెట్టి రాజయ్య, ఎన్.బాబురావు, దూలం దేవేంద్ర, వీరాస్వామి గౌడ్ తదితరులు చెక్కుల పంపిణీలో పాల్గొన్నారు.

# ఇండియా స్కిల్స్ కాంపిటిషన్ 2025-26

- దక్షిణ ప్రాంతీయ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్
- ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** 21 ఫిబ్రవరి 2026న నిర్వహించిన ఇండియా స్కిల్స్ కాంపిటిషన్ 2025-26 - దక్షిణ ప్రాంతీయ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద జాతీయ స్థాయి నైపుణ్య పోటీల కార్యక్రమంగా నిలిచింది. ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమ నాయకులు, విద్యావేత్తలు, సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్, శిక్షకులు, మరియు పాల్గొనేవారిని ఉద్దేశించి చైర్మన్ గారు మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతి పెద్ద యువ జనాభా కలిగిన దేశంగా భారత్ ఒక కీలక దశలో ఉందన్నారు. ప్రపంచం ఇప్పుడు భారత్‌ను కేవలం శ్రామిక శక్తిగా కాకుండా, నైపుణ్య శక్తిగా చూస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం కేవలం డిగ్రీలు సరిపోవని, పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలు, డిజిటల్ అవగాహన, అనుకూలన శక్తి, సమస్య పరిష్కార సామర్థ్యం అవసరమని ఆయన స్పష్టం చేశారు. యువత పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఇండియా స్కిల్స్ కేవలం పోటీ మాత్రమే కాకుండా యువత సామర్థ్యాన్ని ప్రదర్శనగా మలిచే ఒక ఉద్యమమని పేర్కొన్నారు. దక్షిణ ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో జరిగే ఈ




పోటీలు క్రమశిక్షణ, నైపుణ్యం, సృజనాత్మకత, మరియు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ మరియు పరిశ్రమ భాగస్వాములు యువతను మార్గనిర్దేశనం చేసి, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నందుకు అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధికి కట్టుబడి ఉందని చైర్మన్ గారు తెలిపారు. రాష్ట్రంలో ఐటీఐలను ఆధునిక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా రూపాంతరం చేయడం, ఇండస్ట్రీ 4.0 కార్యక్రమాలైన ఆటోమేషన్, రోబోటిక్స్, ఎలక్ట్రిఫికేషన్, జచీజ టెక్నాలజీల ప్రవేశపెట్టడం, పరిశ్రమలతో రంగాల వారీ చర్చలు, కార్మిక విపణి అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశ సవరణలు, ఉపాధి అవకాశాలను బలోపేతం చేసే కార్యక్రమం, మరియు మహిళలు, వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు సహకారంతో అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇండియా స్కిల్స్ విజేతలు ప్రపంచ స్థాయి పోటీలను నిర్వహించే ఆధ్వర్యంలో జరిగే వరల్డ్ స్కిల్స్ పోటీలలో దేశాన్ని ప్రతినిధిత్వం చేస్తారని, దీనివల్ల భారత యువతకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని తెలిపారు.2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో యువత ప్రధాన శక్తిగా నిలుస్తుందని, నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఆ లక్ష్యం సాధ్యమని చైర్మన్ గారు ముగింపులో పేర్కొన్నారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, విధాన నిర్ణేతలు సమన్వయంతో పనిచేసి దేశ నైపుణ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# అయోడైజ్డ్ ఉప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు





**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని హరిపిరాల ప్రభుత్వ పల్లె దవాఖాన డాక్టర్ కిరణ్మయి అన్నారు. జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, తొర్రూరు ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి నందనాదేవిల ఆదేశానుసారం హరిపిరాల లోని ప్రాథమిక పాఠశాలలో శనివారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అయోడిన్ సాల్ట్ ఉపయోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినీ,విద్యార్థుల ముందు అయోడిన్ కలిసి వున్న ఉన్న ఉప్పు నమూనా, అలాగే అయోడిన్ లేని ఉప్పు నమూనాల ప్రదర్శన చేశారు .ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు ప్రతినిత్యం ఉపయోగించడం వల్ల మెదడు పనితీరు చురుకవుతుందనీ,పిల్లల్లో శారీరక ఎదుగుదలకు దోహదపడుతుందని, అలాగే థైరాయిడ్ గ్రంథిని చురుకుగా ఉంచుతుందని తెలిపారు. ప్రతిరోజు విధిగా వంటకాల్లో తప్పనిసరిగా అయోడిన్ ఉప్పును వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దర్గయ్య, సూపర్వైజర్ మంక్యా, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్వరూప, మంజుల, సరోజిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం అంటే ఒకరి జీవితంలో వెలుగు నింపడం

- నేత్రదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన మల్యాల రాధమ్మ
- రాధమ్మ కుటుంబసభ్యుల నిర్ణయం... ఇద్దరికి కొత్త ప్రపంచాన్ని ఇచ్చింది
- క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి





**రామగిరి, ఫిబ్రవరి 20(ది క్రైమ్ న్యూస్):-** నేత్రదానం అంటే ఒకరి జీవితంలో వెలుగు నింపడం మనం లేకపోయినా మన కళ్ల ద్వారా ఇంకొకరు ప్రపంచాన్ని చూడగలుగుతారని సెంటనరీ కాలనీ లయన్స్ క్లబ్ ఆఫ్ మాజీ డైరెక్టర్ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి అన్నారు.కల్వచర్ల గ్రామానికి చెందిన మల్యాల రాధమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు రాధమ్మ నేత్రాలను దానం చేసి గొప్ప సేవ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించబడింది. ల్యాబ్ టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించారు.మల్యాల రాధమ్మ కుమారులు శ్రీనివాస్, గణపతి, రాంశంకర్, కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు తీసుకున్న గొప్ప నిర్ణయాన్ని అందరూ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “నేత్రదానం అంటే ఒకరి జీవితంలో వెలుగు నింపడం. మనం లేకపోయినా మన కళ్ల ద్వారా ఇంకొకరు ప్రపంచాన్ని చూడగలుగుతారు. ప్రతి కుటుంబం ఈ విషయం గురించి ముందుగానే ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఒరే సదయ్య, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, బూరుగు భూమయ్య, కుమారస్వామి లు హాజరై నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ పార్టీ వైపు గ్రామ పాలక వర్గం?

## ఇదే అదనుగా పార్టీ లోకి కాంగ్రెస్ ఆహ్వానం

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండజిల్లా మండలంలోని ఉప్పల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు సమస్యతో మండలంలోని ఒక మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానాన్ని ఆలోచిస్తున్నారు. దీనికి సంబంధించిన వార్త మండలంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే ఉప్పల్ మేజర్ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన పాలకవర్గ సభ్యులు తమను పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానాలు వస్తున్నాయంటూ ఆలోచనలో పడ్డారు. ఇటీవల అందరూ కలిసి దీనిపై చర్చించుకున్నట్లు సమాచారం, దీనిపై స్పందించిన ఒక బీఆర్ఎస్ పాలకవర్గ సభ్యుడు మాట్లాడుతూ, గెలిచి రెండు నెలలు దాటింది ఆయన పార్టీలో గుర్తింపు లేకుండా పోయింది. మా గెలుపు, కృషి, గుర్తించబడటం లేదని వాపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు సంక్షోభం నుంచి బయటపడకపోతే మరింత మంది కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారనే అంచనాలు బలపడుతున్నాయి. ఇటీవల మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో అర్బన్ ఏరియాల్లో కాంగ్రెస్ భారీగా గెలిచిన నేపథ్యంలో, బీఆర్ఎస్లో గుర్తింపు సమస్య తీవ్రమవుతోంది. పార్టీలో కృషి గుర్తించబడకపోవడం, సైడ్లైన్ అవుతున్న భావన, భవిష్యత్ అవకాశాల లేమి వంటి కారణాలతోనేతలు కాంగ్రెస్ వైపు జంప్ చేసే అవకాశం ఉంది.

# ఆదర్శ పంచాయతీలుగా అగ్రపథంలో నిలిచేలా శిక్షణ

- విధులు, నిధులు, నాయకత్వ లక్షణాలపై పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన - 23వ తేదీ నుంచి 148 వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు - రత్నాపూర్ రైతు వేదికలో ఎంపిడిఓ బద్రి శైలజరాణి



**రామగిరి, ఫిబ్రవరి 20(ది క్రైమ్ న్యూస్):-** పంచాయతీలకు వచ్చిన ప్రతీ పైసా దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా ఖర్చు చేసేందుకు అవసరమైన మెలకువలు నేర్పిస్తారని రామగిరి మండల ఎంపిడిఓ బద్రి శైలజరాణి అన్నారు. రామగిరి మండలంలో ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు 5 రోజుల పాటు వార్డ్ మెంబర్లకు శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నామని ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఎంపీఓ మోతే సమ్మిరెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిపిఓ వీరబుచ్చయ్య ఆదేశాలతో రత్నాపూర్ రైతు వేదికలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలి పారు. ఆదివారంపేటలో 8 మంది వార్డు మెంబర్లు, బేగంపేటలో 12 మంది, బుధవారంపేటలో 8 మంది, కలవచర్లలో 12 మంది, లద్నాపూర్ లో 10 మంది, లొంకకేసారంలో 8 మంది, నాగేపల్లిలో 10 మంది, నవాబ్ పేటలో 8 మంది, పన్నూర్ లో 14 మంది, రత్నాపూర్ లో 12 మంది, రాజాపూర్ లో 8 మంది, జల్లారంలో 10 మంది, ముస్త్యాల లో 8 మంది, సుందిళ్ల లో 12 మంది, చందనాపూర్ లో 8 మంది వార్డ్ మెంబ ర్లతో కలుపుకుని మొత్తం 148 మంది వార్డు మెంబర్లు ఈ శిక్షణలో పాల్గొనాలని ఆమె కోరారు.సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులకు శిక్షణ ఇస్తారు. ప్రాథమిక లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, పారిశుధ్యం, సమావేశాలు, స్టాండింగ్ కమిటీల ఏర్పాటు, రికార్డుల నిర్వహణ, వనమహోత్సవం, నిధులపై ఆడిట్, ఆర్థిక ప్రణాళిక, గ్రామసభల నిర్వహణ, పంచాయతీ సమావేశాలు, ప్రజారోగ్యం, ఉపాధి పథకం, వ్యవసాయం, జనన, మరణాల నమోదు తదితరాల అంశాలపై అవగాహన కల్పిస్తారు. కొత్త పాలక వర్గాలకు విధులు, బాధ్యతలు, నిధుల ఖర్చు,తదితర అంశాలపై పట్టు సాధించేలా ప్రోత్సహించనున్నారు. పంచాయతీలకు వచ్చిన ప్రతీ పైసా దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా ఖర్చు చేసేందుకు అవసరమైన మెలకువలు నేర్పిస్తారు.ఆదర్శ పంచాయతీలుగా అగ్రపథంలో నిలిచేలా శిక్షణ ఇవ్వనున్నారు. పల్లె సీమల అభివృద్దే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ముందుకు సాగేందుకు శిక్షణ శిబిరాలు దోహదపడనున్నాయని ఈ శిక్షణలో పాల్గొనాలని రామగిరి మండల ఎంపిడిఓ బద్రి శైలజరాణి కోరారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అవిసె గింజలు నానబెట్టిన నీరు తాగుతున్నారా..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ ,ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం తోపాటు జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయ పడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్‌లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా సహాయ పడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని



తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.

# బెల్లం తింటే మీ శరీరంలో ఏమవుతుందో తెలుసా?

మీ రోజు వారి ఆహారంలో బెల్లం చేర్చుకోవడం మంచిదని వైద్యులు అంటున్నారు. బెల్లం పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయడం, శరీరాన్ని చల్లబరచడం, డీహైడ్రేషన్‌ను నివారించడంలో సహాయపడతాయి. బెల్లం ఒక అద్భుతమైన సహజ స్వీటెనర్. దీనిని చక్కెరకు బదులుగా ఉపయోగించవచ్చు. వాటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, పొటాషియం, కాల్షియం, జింక్, ఫాస్పరస్, కాపర్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. బెల్లం తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండేందుకు, వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరిచేందుకు మంచిదని వైద్యులు చెబుతున్నారు. క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి రోజూ కాస్త బెల్లం తినటం



మంచిది. ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉండే బెల్లం తినడం వల్ల ఐరన్ లోపాన్ని సరిచేసి రక్తహీనతను నివారించవచ్చు. బెల్లం తినడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అన్నవాహిక, ఊపిరితిత్తులు, పేగులను శుభ్రపరచడానికి పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బెల్లంను ఆహారంలో చేర్చుకోవడం కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లలో పొటాషియం, సోడియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో బెల్లం చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. అంతేకాదు, వేసవిలో శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల కొంతమందికి మలబద్ధకం సమస్యగా మారుతుంది. బెల్లం మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వేసవిలో తరచూగా బెల్లం కలిపిన నీటిని తాగటం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం ఒక పెద్ద గ్లాసు నీటిలో చిన్న బెల్లం ముక్కను వేసి కాస్త వేడిచేయాలి. బెల్లం కరిగిన తర్వాత, నీటిని వడకట్టాలి. నీరు చల్లారిన తర్వాత అందులో నిమ్మరసం కలుపుకుని తాగొచ్చు. ఎండలో అలసిపోయినప్పుడు ఈ నీళ్లను ఇంట్లోనే తయారు చేసుకుని తాగటం వల్ల శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది.. బెల్లంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది.

## ఏంటి షుగర్ ఉందని కొబ్బరినీళ్లు తాగడం లేదా..



ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి. లేత కొబ్బరి నీరు – అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది. లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. లేత కొబ్బరి నీరు కాలేయ ఆరోగ్యం: కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తాగడం కాలేయానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు కాలేయాన్ని రక్షిస్తాయి. కాలేయ కణాలు చనిపోకుండా నిరోధిస్తాయి. లేత కొబ్బరి నీరు నిత్య యవ్వనం: కొబ్బరి నీళ్లలో వివిధ పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలను నివారించుకోవచ్చు. అంతేకాగ మీరు నిత్యం యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. కొబ్బరి నీళ్లను తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది!.

## గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.



## నీళ్లను రోజూ అసలు ఎంత మోతాదులో తాగాలి..? నీళ్లను సరిగ్గా తాగితే కలిగే లాభాలు ఏమిటి..?



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు తగిన పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రాత్రి పూట తగినన్ని గంటల పాటు నిద్రించాల్సి కూడా ఉంటుంది. అయితే ఇవన్నీ కాకుండా రోజూ తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాలి. అప్పుడే జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే రోజుకు అసలు ఎన్ని నీళ్లను తాగాలి..? అనే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే ఇందుకు వైద్యులు సరైన సమాధానం చెబుతున్నారు. వారు ఏమంటున్నారంటే.. ఎవరైనా సరే తమ శరీర బరువును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో నీళ్లను తాగాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

## సంపూర్ణ ఆరోగ్యానికి పాలు, నెయ్యి, వెన్న ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసా?



మనలో చాలా మంది పాల ఉత్పత్తులు తినడానికి ఇష్టపడరు. కానీ చీజ్ తో పిజ్జా తినడానికి ఇష్టపడతాడు. పిజ్జాతో చీజ్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కానీ రోజు వారీ ఆహారంలో పాలు, తక్కవ మొత్తంలో జున్ను వంటి పాల ఉత్పత్తులు తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పాలు పోషకాల గని చాలామందికి తెలుసు. ఈ సూపర్ ఫుడ్ నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది. పాలు అధిక మొత్తంలో ప్రొటీన్లు, కాల్షియం, విటమిన్ బి12, విటమిన్ డి పాలలో ఉంటాయి. ఈ పానీయంలో ఫాస్ఫేట్, పొటాషియం కూడా ఉంటాయి. టీ, కాఫీలలో పాలు కలపడడానికి బదులు.. పాలల్లో పసుపు పొడి కలుపుకుని తాగితే ప్రయోజనాలు పొందవచ్చు. తక్కువ కొవ్వు పాలు తాగేందుకు ప్రయత్నించాలి. చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు. పెరుగు క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర జోడించకూడదు. నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు. వెన్నజి వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆహారంలో పాల ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అదన ప్రయోజనాలు పాలు, పాల ఉత్పత్తులు ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి. పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# ఆస్ట్రేలియాను చిత్తు చేసిన భారత్

## 2-1తో ద్వైపాక్షిక సిరీస్ కైవసం !

### సమిష్టిగారాణించిన టీమిండియా మహిళలు

ఆస్ట్రేలియా గడ్డపై భారత మహిళల క్రికెట్ జట్టు అద్భుతం సృష్టించింది. అడిలైడ్ ఓవల్ వేదికగా శనివారం జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాపై 17 పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుని దశాబ్దాల చరిత్ర తిరగరాసింది. దాదాపు పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియాలో ద్వైపాక్షిక సిరీస్ గెలవడం విశేషం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 176 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా జట్టును మన బౌలర్లు తీవ్రంగా ఒత్తిడికి గురిచేశారు. కట్టుదిట్టమైన బౌలింగ్ ధాటికి ఆసీస్ జట్టు 20 ఓవర్లు ముగిసేసరికి తొమ్మిది వికెట్లు కోల్పోయి కేవలం 159 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు సమిష్టి కృషితో సాధించిన ఈ అద్భుతమైన విజయం పట్ల దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచింది.



భారత బ్యాటింగ్ ఇన్నింగ్స్‌లో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, యువ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ వీరవిహారం చేశారు. ఆరంభంలోనే షఫాలీ వర్మ వికెట్ కోల్పోయిన దశలో ఈ ఇద్దరూ కలిసి ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నారు. స్మృతి మంధాన కేవలం 55 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో చెలరేగి 82 పరుగులు సాధించి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించింది. మరోవైపు జెమీమా రోడ్రిగ్స్ కూడా ఎంతో ధాటిగా ఆడుతూ 46 బంతుల్లో 59 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు అత్యంత కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ భారీ స్కోరు దిశగా పయనించింది. ఆఖర్లో వరుస వికెట్లు పడినప్పటికీ, వీరిద్దరి మెరుపు ఇన్నింగ్స్‌లే టీమిండియా చారిత్రక విజయానికి బలమైన పునాది వేశాయి. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు భారత బౌలర్లు ఆరంభంలోనే కోలుకోలేని షాక్ ఇచ్చారు. యువ స్పిన్నర్లు శ్రేయాంక పాటిల్, శ్రీ చరణి తమ స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. పవర్ ప్లే లోనే ఆస్ట్రేలియా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చి మ్యాచ్‌ను మన ఆధీనంలోకి తెచ్చారు. ఆస్ట్రేలియా బ్యాటర్లలో ఆష్లీ గార్డ్‌నర్ (57 పరుగులు) మాత్రమే ఒంటరి పోరాటం చేసింది. మిగతా ఎవరూ పెద్దగా రాణించకపోవడంతో ఆసీస్ పరాజయం పాలైంది. భారత బౌలర్లలో శ్రేయాంక పాటిల్ 3 వికెట్లు పడగొట్టగా, శ్రీ చరణి కూడా 3 వికెట్లు తీసుకుని సత్తా చాటింది. పేసర్ అరుంధతి రెడ్డి 2 వికెట్లు తీసి తన వంతు సహకారం అందించింది. వన్డే సిరీస్, టెస్ట్ మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా లాంటి బలమైన జట్టును వాళ్ల సొంతగడ్డపై మట్టికరిపించడం భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని అమాంతం పెంచుతుంది.

# స్పోర్ట్స్



## అభిషేక్ శర్మ గురించి టెన్షన్ లేదు

### టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్


టీమిండియా మ్యాచ్ అంటే చాలు స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ డకౌట్ల గురించే చర్చ జరుగుతోంది. అయితే మేనేజ్‌మెంట్ నుంచి అభిషేక్ శర్మకు కావాల్సినంత సపోర్ట్ లభిస్తోంది. అభిషేక్ శర్మ డకౌట్లపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ సరదాగా స్పందించాడు. తాను ఆందోళన చెందుతున్నది అభిషేక్ శర్మ ఫామ్ గురించి కాదని, ప్రత్యర్థి జట్ల గురించి ఆందోళన చెందుతున్నానని తనదైనశైలిలో బదులిచ్చాడు. టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8లో టీమిండియా మొదటి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో నేడు తలపడనుంది. మ్యాచ్‌కు ముందు రోజు శనివారం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీ20ల్లో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను అభిషేక్ శర్మ పేలవ ఫామ్ గురించి ప్రశ్నలు అడిగారు. అభిషేక్ గ్రూప్ స్టేజ్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ డకౌట్ అయ్యాడు. అయితే ఓపెనర్ బ్యాటర్ గురించి ఎలాంటి ఆందోళన లేదని, కానీ ప్రత్యర్థి జట్ల గురించి తనకు ఆందోళనగా ఉందని కెప్టెన్ సూర్య పేర్కొన్నాడు. 'అభిషేక్ శర్మ ఫామ్ గురించి ఆందోళన చెందుతున్న వారిని చూసి నేను ఆందోళన చెందుతున్నాను. అభిషేక్ శర్మ భవిష్యత్తులో ఎవరితో ఆడబోతున్నాడో ఆ జట్ల గురించి ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తులో అతనిని ఎదుర్కోబోయే జట్ల గురించి ఎక్కువ ఆందోళనగా ఉన్నారు. గత సంవత్సరం అభిషేక్ చాలా చేశాడు. ఇప్పుడు అతనికి మేం సహకరించాల్సిన సమయం వచ్చింది' అని సూర్య మద్దతుగా నిలిచాడు. ప్రతి మ్యాచులో 250 పరుగులు చేయాల్సిన అవసరం లేదని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. వికెట్లు కొంచెం భిన్నంగా ఉన్నాయని ఆయన చెప్పారు. తదుపరి మ్యాచ్‌లలో వచ్చే పిచ్ సవాళ్లను తాము ఎదుర్కొంటామని తెలిపారు. భారత్ నెదర్లాండ్స్‌పై ఇక్కడి నరేంద్ర మోదీ స్టేడియంలోనే విజయం సాధించింది, ఇప్పుడు దక్షిణాఫ్రికాతో సూపర్-8 మ్యాచ్ కూడా అక్కడే జరగనుంది. ప్రస్తుత ఎడిషన్‌లో దక్షిణాఫ్రికా కూడా ఈ గ్రౌండ్‌లో 2 మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8లో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం జరగనుంది. నెదర్లాండ్స్ మ్యాచులో అభిషేక్ వరుసగా మూడవసారి డకౌట్ అయ్యాడు. అంతకుముందు పాకిస్తాన్, అమెరికాలపై కూడా ఖాతా తెరవలేదు. ఇప్పటివరకు టోర్నీలో ఓడిపోనప్పటికీ, ఇకనుంచి అభిషేక్ పరుగులు చేయడం జట్టుకు అవసరం. కానీ తన ఆటగాడికి కెప్టెన్ నుంచి సపోర్ట్ లభించింది.

దక్షిణాఫ్రికాపై భారత్ ప్లేయింగ్ 11 అంచనా
అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా.



## ఇషానీ జోహార్‌తో విడాకులు తీసుకున్న రాహుల్ చాహర్

భారత క్రికెటర్ రాహుల్ చాహర్, తన భార్య ఇషానీ జోహార్‌తో విడాకులు తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన వీరి వివాహ బంధం ముగియడంపై రాహుల్ సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశారు. గత కొద్ది కాలంగా వ్యక్తిగత జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారత స్పిన్నర్ రాహుల్ చాహర్, తన వైవాహిక బంధానికి ముగింపు పలికారు. ఫ్యాషన్ డిజైనర్ అయిన ఇషానీ జోహార్‌తో పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. రాహుల్ తన విడాకుల నిర్ణయం గురించి ఓ సందేశాన్ని పంచుకున్నారు. "నేను చాలా చిన్న వయసులోనే పెళ్లి చేసుకున్నాను. అప్పట్లో నన్ను నేను, నా విలువలను, జీవితం వైపు నా దిశను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాను" అని రాహుల్ పేర్కొన్నారు. గత 15 నెలలుగా కోర్టు ప్రక్రియల ద్వారా వెళ్తున్న సమయంలో సహనం, నిజాయితీ ప్రాముఖ్యతను తెలుసుకున్నట్లు ఆయన వివరించారు. "నేను ఈ బంధాన్ని కోపంతోనో, విచారంతోనో ముగించడం లేదు. పూర్తి స్పష్టతతో ముందుకు సాగుతున్నాను. కొన్ని సంబంధాలు కేవలం మనకు జీవిత పాఠాలు నేర్పడానికే వస్తాయి" అని రాహుల్ రాసుకొచ్చారు. ఈ విడాకులను ఒక ముగింపుగా కాకుండా కొత్త ప్రారంభంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆత్మగౌరవం, ప్రశాంతత, భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగుతానని, తన మనసులో ఎలాంటి చేదు అనుభవాలను ఉంచుకోవాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. రాహుల్ - ఇషానీ బంధం నేపథ్యం.. 2019లో జైపూర్ వేదికగా రాహుల్, ఇషానీ నిశ్చితార్థం జరిగింది. ఆ తర్వాత 2022లో వీరిద్దరూ ఒక్కటయ్యారు. సుమారు నాలుగు ఏళ్ల సహజీవనం (నిశ్చితార్థం నుండి) తర్వాత వీరు విడిపోవాలని నిర్ణయించుకున్నారు. మార్చి 9న వీరి వివాహ వార్షికోత్సవం జరుపుకోవాల్సి ఉండగా, అంతకంటే ముందే చట్టపరంగా విడిపోయారు.





## అసలైన అసలైన సమరానికి తెర


### నేడు భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య సూపర్-8 పోరు

### అభిషేక్ శర్మ స్థానంలో జట్టులోకి సంజూ శాంసన్!

టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన అసలైన సమరానికి తెరలేచింది. ఆదివారం (ఫిబ్రవరి 22) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, సౌతాఫ్రికా జట్లు సూపర్-8 పోరులో తలపడనున్నాయి. గత టీ20 వరల్డ్ కప్ ఫైనలిస్టుల మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్ అంటే అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా తుది జట్టు (ప్లేయింగ్-11) విషయంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఓపెనర్ అభిషేక్ శర్మ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నాకే అవుట్ కావడంతో, అతని స్థానంలో సంజూ శాంసన్‌ను తీసుకుంటారా అన్న సందేహాలు మొదలయ్యాయి. శుక్రవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో సంజూ శాంసన్ నెట్స్‌లో చాలా సేపు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడంతో, అతను తుది జట్టులోకి వస్తున్నాడనే ఊహాగానాలు జోరందుకున్నాయి. సాధారణంగా మ్యాచ్‌కు ముందు ఎవరైతే ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తారో, వారు ప్లేయింగ్-11లో ఉండే అవకాశం ఉంటుంది. ఇదే విషయాన్ని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముందు ఉంచగా, ఆయన చాలా ఆసక్తికరంగా స్పందించారు. "ఏంటి.. సంజూను ఆడించడం కోసం అభిషేక్ శర్మను తప్పించమంటారా? లేక నంబర్-3లో ఆడుతున్న తిలక్ వర్మను పక్కన పెట్టమంటారా?" అంటూ ఎదురు ప్రశ్న వేశారు. దీన్ని బట్టి చూస్తుంటే, టీమ్ మేనేజ్మెంట్ అభిషేక్ శర్మపైనే పూర్తి నమ్మకంతో ఉన్నట్లు అర్థమవుతోంది. జట్టు ప్రదర్శనపై వస్తున్న విమర్శలను కూడా సూర్య సున్నితంగా తిప్పికొట్టారు. "ప్రస్తుతం అంతా బాగానే ఉంది. పవర్‌ప్లేలో 40-50 పరుగులు వస్తున్నాయి. మనం ద్వైపాక్షిక సిరీస్‌లలో భారీ స్కోర్లు సాధించడంతో అందరిలో అంచనాలు పెరిగిపోయాయి. ప్రతి మ్యాచ్‌లోనూ 220-240 పరుగులు చేయాలని ఆశించడం సహజమే. కానీ ఇక్కడి వికెట్లు కొంచెం భిన్నంగా ఉన్నాయి. గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ పరిస్థితులు వేరుగా ఉన్నాయి, వాటికి తగ్గట్టే మేము ఆడుతున్నాం అని సూర్య చెప్పుకొచ్చారు. ఓపెనింగ్ జోడీలో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ కొనసాగే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, శివమ్ దూబే బలాన్ని ఇస్తారు. బౌలింగ్ విభాగంలో వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ మధ్య పోటీ ఉన్నప్పటికీ.. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌కే మొగ్గు ఎక్కువగా ఉంది. నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకున్న అక్షర్, ఇప్పుడు కీలకమైన సౌతాఫ్రికా మ్యాచ్‌లోకి నేరుగా వచ్చే అవకాశం ఉంది. వరుణ్ చక్రవర్తి స్పిన్ అమ్ములపొదిలో కీలక అస్త్రంగా మారగా, బుమ్రా-అర్ష్‌దీప్ పేస్ భారాన్ని మోయనున్నారు.

## ఒత్తిడిలో ఉన్న భారత్‌ను ఓడిస్తాం

సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అసలు సిసలు పోరుకు సిద్ధమైంది. సూపర్-8లో భాగంగా ఆదివారం సౌతాఫ్రికాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్ నేపథ్యంలో తమ కంటే భారత్‌పైనే ఒత్తిడి ఎక్కువగా ఉందని సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ అన్నాడు. ఈ మ్యాచ్ నేపథ్యంలో శనివారం మీడియాతో మాట్లాడిన షుక్రి కాన్రాడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న భారత్ మీదే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని చెప్పాడు. ఒత్తిడిలో ఏ జట్టు అయినా బలహీనపడుతుందని, దాన్ని క్యాష్ చేసుకొని విజయం సాధిస్తామని పేర్కొన్నాడు.'భారత్ మీదే ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. సెమీఫైనల్స్ చేరుకునే విషయంలో టీమిండియాపైనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. వారు ఫైనల్‌కు కూడా చేరుకుంటారు. అయితే ఒత్తిడిలో వారు బలహీనపడుతారు. దాన్ని క్యాష్ చేసుకుంటాం. నిజానికి మా ఇరు జట్ల మీదా ఒత్తిడి ఉంటుంది.మేమంతా అత్యుత్తమ జట్టుతో మ్యాచ్ ఆడితే ఉండే ఒత్తిడి గురించి మాట్లాడుతున్నాం. నిజానికి వారు ఏ ఒత్తిడిలో ఉన్నారో తెలియదు. అభిషేక్ శర్మ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో వరుసగా డకౌట్ అయిన వ్యక్తి, జట్టులో తన స్థానం గురించి పడే ఒత్తిడి గురించి నేను మాట్లాడటం లేదు.'అని షుక్రి కాన్రాడ్ పేర్కొన్నాడు. మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయినా అభిషేక్ శర్మకు టీమిండియా మేనేజ్‌మెంట్ అండగా నిలుస్తోంది. అతను వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్ అని, కీలక సమయంలో తప్పకుండా ఫామ్ అందుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. గతేడాది చివర్లో సౌతాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 3-1తో గెలిచింది. ఈ సిరీస్‌లో ఒక మ్యాచ్ వర్షం కారణంగా తుడిచి పెట్టుకుపోయింది. అయితే ద్వైపాక్షిక సిరీస్ ఫలితాలు ప్రపంచకప్ పోరుకు ఏ మాత్రం ప్రామాణికం కావని షుక్రి అన్నాడు. ఈ క్రమంలోనే భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగే సూపర్-8 పోరు హోరా హోరీగా ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేశవ్ మహారాజ్, జార్జ్ లిండేతో సౌతాఫ్రికా స్పిన్ విభాగం, క్వింటన్ డికాక్, ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్‌రమ్, ట్రిస్టన్ స్టబ్స్ బ్యాటింగ్ దళం బలంగానే కనిపిస్తోంది.



# విశ్వేజి



## అండర్ ఆర్మ్స్ క్లీన్‌గా ఉండాలంటే ఇలా చేయండి..!

చంకలు పరిశుభ్రంగా, తాజాగా ఉండటం మన వ్యక్తిగత పరిశుభ్రతలో చాలా ముఖ్యం. ఇది కేవలం మంచి వాసన కోసమే కాదు, ఆరోగ్యానికీ అవసరం. అండర్ ఆర్మ్స్ క్లీన్‌గా, వాసన రాకుండా ఉండటానికి కొన్ని సులభమైన, ఆచరణీయమైన చిట్కాలు ఇక్కడ ఉన్నాయి.ప్రతిరోజూ స్నానం చేసేటప్పుడు, యాంటీబ్యాక్టీరియల్ సబ్బు లేదా బాడీ వాష్‌తో చంకలను బాగా శుభ్రం చేసుకోండి. వాసన రావడానికి కారణం బ్యాక్టీరియా వృద్ధి చెందడమే, కాబట్టి వాటిని తొలగించడం ముఖ్యం. బాగా రుద్ది కడగడం వల్ల పేరుకుపోయిన చెమట, మృతకణాలు, బ్యాక్టీరియా తొలగిపోతాయి. చంకలలో వెంట్రుకలు ఉండటం వల్ల చెమట, బ్యాక్టీరియా పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. రెగ్యులర్‌గా షేవింగ్ చేసుకోవడం లేదా హెయిర్ రిమూవల్ క్రీమ్ వాడటం వల్ల చంకలు పొడిగా, శుభ్రంగా ఉంటాయి. ఇది దుర్వాసనను తగ్గిస్తుంది. " కాంగ్రెస్ గూటికి కవిత - హైకమాండ్ చర్చలు, తేల్చి చెప్పిన రేవంత్..!?" ఇది చెమటను తగ్గించడంలో సహాయపడుతుంది. మీ చర్మతత్వానికి సరిపడే మంచి యాంటీపెర్స్పిరెంట్‌ను ఎంచుకోండి. ఇది రాత్రిపూట లేదా స్నానం చేసిన వెంటనే పొడి చంకలపై రాస్తే మంచి ఫలితాలు ఉంటాయి.ఇది చెమట వాసనను అరికడుతుంది కానీ చెమటను తగ్గించదు. మీకు తక్కువ చెమట పడితే, మంచి సువాసన గల డియోడరెంట్ సరిపోతుంది.రోజుకు రెండుసార్లు, ఉదయం మరియు అవసరమైతే సాయంత్రం, డియోడరెంట్ లేదా యాంటీపెర్స్పిరెంట్ వాడండి. స్నానం చేసిన తర్వాత లేదా చంకలు తడిగా ఉన్నప్పుడు, వాటిని పూర్తిగా పొడిగా తుడవండి. తేమ బ్యాక్టీరియా వృద్ధికి అనుకూల వాతావరణం. కాటన్ టవల్‌తో మెల్లగా అద్దండి. కాటన్, నూలు వంటి సహజ వస్త్రాలు ధరించండి. ఇవి గాలిని బాగా ప్రసరింపజేసి, చెమటను పీల్చుకుంటాయి. సింథటిక్ దుస్తులు (నైలాన్, పాలిస్టర్) చెమటను పట్టేసి, వాసనను పెంచుతాయి. వదులుగా ఉండే దుస్తులు ధరించడం వల్ల కూడా గాలి తగిలి చంకలు పొడిగా ఉంటాయి.కొన్ని రకాల ఆహార పదార్థాలు, ముఖ్యంగా వెల్లుల్లి, ఉల్లిపాయలు, కారంగా ఉండే ఆహారాలు, మరియు అధికంగా కెఫిన్ ఉండే పానీయాలు శరీర దుర్వాసనను పెంచుతాయి. వీటిని తగ్గించడం వల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది. తగినంత నీరు తాగడం వల్ల శరీరం డిటాక్స్ అయి, దుర్వాసన తగ్గుతుంది. 5 5 00:00 / 01:59 సహజమైన మార్గాలను ఇష్టపడేవారు నిమ్మరసం లేదా పలుచటి ఆపిల్ సైడర్ వెనిగర్‌ను దూదితో చంకలపై అద్దవచ్చు. ఇవి బ్యాక్టీరియాను చంపడంలో సహాయపడతాయి. అయితే, షేవింగ్ చేసుకున్న వెంటనే వీటిని వాడకూడదు, చికాకు కలగవచ్చు.ఈ చిట్కాలు పాటించడం ద్వారా మీరు రోజంతా తాజాగా, ఆత్మవిశ్వాసంతో ఉండగలరు! ఏమైనా తీవ్రమైన వాసన సమస్యలుంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

### జిమ్ అవసరం లేదు, కఠినమైన డైట్ వద్దు..

# దీంతో షాకయ్యేలా వెయిట్ లాస్!



ఊబకాయం.. ప్రస్తుతం సమాజంలో ఇది అతి పెద్ద సమస్య. ఊబకాయంతో బాధపడుతూ బరువు తగ్గడం కోసం చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. బరువు తగ్గడం లేదని తెగ బాధ పడుతూ ఉంటారు. బరువు తగ్గడం కోసం జిమ్ లకు వెళుతూ ఉంటారు. కఠినమైన డైట్ లను చేస్తూ ఉంటారు. కానీ ఎటువంటి ఫలితము రాదు. ఇంట్లోని పదార్థాలతోనే మంచి ఆయుర్వేదిక్ మెడిసిన్ అయితే బరువు తగ్గాలని భావించే వారికి చాలా తక్కువ ఖర్చుతో, ఇంట్లోనే ఉండే పదార్థాలతో, బరువును తగ్గించుకోవడానికి ఒక మంచి ఆయుర్వేదిక్ మెడిసిన్ మనమే తయారు చేసుకోవచ్చని చెబుతున్నారు.నేచురల్ పద్ధతిలో మనం మన బరువు తగ్గడానికి ఉదయం లేవగానే పరగడుపున, మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత, రాత్రి పడుకునే ముందు ఒక డిటాక్స్ డ్రింక్ ని తాగితే మంచిదని సలహా ఇస్తున్నారు. మరి అదేమిటో ప్రస్తుతం చూద్దాం. ఈ పొడితో అద్భుతం 100గ్రాముల జీలకర్రను, 100గ్రాముల వాము, 100గ్రాముల మెంతులు, మూడు సమపాళ్లల్లో తీసుకుని లైట్ గా వేయించి, అందులో 25గ్రాముల యాలుకలు, 100గ్రాముల సోంపును కలిపి మిక్సీలో వేసి మెత్తని పొడిగా చేసి దానిని ఎయిర్ టైట్ బాటిల్లో పెట్టుకొని, ప్రతిరోజు ఉదయం పరగడుపున నీళ్లలో వేసి మరిగించి తాగితే, అలాగే మధ్యాహ్నం భోజనం తర్వాత, రాత్రి పడుకునే ముందు దీనిని తీసుకుంటే బరువు తగ్గే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. దీంతో బరువుకు చెక్, షుగర్ నియంత్రణ ఈ పానీయం కడుపు ఉబ్బరాన్ని తగ్గించడమే కాకుండా జీర్ణ ప్రక్రియను అద్భుతంగా మెరుగుపరుస్తుందని, ఇది శరీరంలో మలినాలను బయటకు పంపడానికి ఎంతో బాగా దోహదం చేస్తుందని చెబుతున్నారు. ఇది మన శరీరంలో మెటబాలిక్ రేట్ ను పెంచుతుందని, దీంతో చాలా ప్రభావవంతంగా శరీరంలోని ఫ్యాట్ బర్న్ అవుతుందని చెబుతున్నారు. ఇది బ్లడ్ షుగర్ లెవల్స్ ను తగ్గిస్తుందని, బరువు తగ్గడానికి ఎంతగానో సహకరిస్తుందని చెబుతున్నారు. %ఞశీషవతీవస దీఎాశ్రీంశీ =ఝుఽ% కాళ్ళలో నీరు.. నొక్కితే సొట్టలు పడితే ఆందోళనకరమా? ఈ పొడితో ఆరోగ్యం, నొప్పులు మాయం ప్రతిరోజు ఈ పొడిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయి. కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు తగ్గి, ఎముకలు బలోపేతం అవుతాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. పళ్ళు, చిగుళ్ళు బలంగా ఆరోగ్యంగా మారుతాయి. జుట్టు పెరుగుదల మెరుగుపడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

# చిరుధాన్యాలు కాదు ఆరోగ్యాన్నిచ్చే సిరిధాన్యాలు.. వదిలిపెట్టకండి



మన ఆరోగ్యం ఎవరి చేతులలోనూ ఉండదు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలోనే ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత సంపద ఉన్న ఆరోగ్యంగా లేకుంటే ఏం చేసినా, ఎంత సంపాదించినా వేస్ట్. ఆరోగ్యం లేకుంటే జీవితమే వృధా అవుతుంది. చిరు ధాన్యాలపై ప్రజలలో పెరిగిన అవగాహన మరి మనకు ఆహారం అనగానే పండ్లు ,కూరగాయలు,ఆకు కూరలే గుర్తొస్తాయి. కానీ ఈ మధ్య కాలంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందుతున్న ఆహారం చిరు ధాన్యాలు. ఇటీవల కాలంలో జనాలకు వీటిపైన చాలా అవగాహన పెరిగింది. చాలా చోట్ల చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార ఉత్పత్తులు లభిస్తున్నాయి. చిరు ధాన్యాల టిఫిన్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఇక చిరు ధాన్యాలతో పిండి వంటలు కూడా తయారు చేస్తున్నారు. చిరు ధాన్యాలలో వేటికవే స్పెషల్ ఇక ఎలాంటి చిరు ధాన్యాలతో మనం ఆరోగ్యంగా ఉంటామో తెలుసుకుందాం. చిరు ధాన్యాలలో కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు, అండ్రు కొర్రలు ఇలా చాలానే ఉన్నాయి. ఈ చిరు దాన్యాలన్నీ వేటికవే స్పెషల్. చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని భావించే వారు వీటిని ఒక టైం టేబుల్ ప్రకారం ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. చిరుధాన్యాలతో ఆరోగ్యం చిరు ధాన్యాలలో మన శరీరానికి కావలసిన బోలెడు మిటమిన్లు, పోషకాలు ఉంటాయి. చిరు ధాన్యాలు ముఖ్యంగా మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవ్వటంతో పాటు మన శరీర బరువును తగ్గించటానికి చాలా బాగా ఉపయోగపడతాయి. అలాంటి ఆరోగ్యానిచ్చే వాటిలో రాగులు ఒకటి . ఇవి ఎముకలను బలంగా మారుస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, అనీమియాను నివారిస్తాయి. రాగులు ఆహారంలో చేర్చుకుంటే ఆరోగ్యం రాగులను నానబెట్టి మొలకలు వచ్చాకా తినవచ్చు ఇలా తినడం వలన శరీరానికి మెరుగైన పోషకాలు అందుతాయి. ఆహారంలో రాగులను వివిధ రూపాల్లో చేర్చుకోవచ్చు . రాగులను పిండిగా చేసుకుని రాగి జావ చేసుకోవచ్చు రాగిజావ మంచి పౌష్టికాహారం. రాగి పిండితో దోశ,ఇడ్లీలు కూడా చేసుకోవచ్చు. రాగి సంకటి చేసుకుని తిన్నా మంచిదే. గుండె సమస్యరాకుండా చేసే జొన్నలు ఇక చిరుదాన్యాలలో మరొక ముఖ్యమైన సిరి ధాన్యం జొన్నలు, ఈ చిరు ధాన్యాలు తినడం వలన హార్ట్ ను హెల్దీగా ఉంచుతాయి. మన శరీరంలో గుండె ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో చాలా మందిని హార్ట్ సమస్య వెంటాడుతుంది. ఇక హార్ట్ సమస్యను అరికట్టడానికి తృణ ధాన్యాలలో మేలైనవి జొన్నలు. శరీరంలో ఇమ్యూనిటీ నీ పెంచుతుంది. శరీరంలో అనేక మంచి మార్పులను తెస్తుంది. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర జొన్నలు అధిక బరువును నియంత్రిస్తాయి. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర చాలా కీలకం. చెడు కొలెస్ట్రాల్ ను కరిగిస్తుంది. షుగర్ లెవల్ ను పెరగకుండా అరికడుతుంది. జొన్నలని నానబెట్టి మొలకలుగా తినవచ్చు,లేదా జొన్నలను పిండిగా చేసి జొన్నరొట్టెల రూపంలో ఆహారంగా తినవచ్చు. జొన్న ఇడ్లీ, జొన్న దోశ వంటివి కూడా చేసుకుని తినవచ్చు. ఈ జొన్నలలో మాంసకృతులు అధికంగా ఉంటాయి. రక్తం పెరగటానికి తోడ్పడే ఇనుము ,క్యాల్షియం బి మిటమిన్లు ఉంటాయి. ఆరోగ్యానికి మేలు చేసే చిరు ధాన్యాలలో సజ్జలు స్పెషల్ ఫైబర్, మెగ్నీషియం పొటాషియం, జింక్ వంటి పోషకాలు సజ్జలలో పుష్కలంగా ఉంటాయి. అన్ని చిరు ధాన్యాలలో కెల్ల అధిక పోషకాలు సజ్జలలో ఉంటాయి..వీటిని ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణశక్తి మెరుగుపడుతుంది. సజ్జలను ఆహారంలో చేర్చుకుంటే మల బద్ధకం సమస్య ఉన్నవారికి ఉపశమనం కలుగుతుంది. అలాగే గుండె సంబంధిత వ్యాధులను అరికడుతుంది గుండె జబ్బుల ప్రమాదం రాకుండా సజ్జలు కాపాడుతాయి. దయాబెటిస్ ఉన్న వారికి సజ్జలు సూపర్ ఫుడ్ రక్త ప్రసరణలో గ్లూకోజ్ ను నిదానంగా విడుదల అయ్యేలా చేస్తాయి సజ్జలు. రక్తపు చక్కర స్థాయిలను ఆకస్మికంగా పెరగకుండా సజ్జలు అరికడతాయి. ఇవి మధుమేహం వున్న వారికి లేదా మధుమేహం బారిన పడే అవకాశాలు ఉన్న వ్యక్తులకు మంచి ఆహారం. సజ్జలు మధుమేహం బారిన పడకుండా కాపాడతాయి. సజ్జలను అన్నంగా, సజ్జల జావగా, ఇడ్లీ, దోశ వంటివి చేసుకుని కూడా తీసుకోవచ్చు. ముఖ్యమైన సిరి ధాన్యం కొర్రలు ఇక చిరుధాన్యాలలో మరో ముఖ్యమైన ఆహారంగా కొర్రలు చెప్పవచ్చు. కొర్రలలో ప్రోటీన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మరియు ఖనిజాలు సమపాళ్ళలో ఉండి ఆహారంలో భాగంగా తీసుకున్న వారికి మేలు చేస్తాయి. కొర్రలతో తినేవారికి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మధుమేహం,ఊబకాయం లాంటివి అస్సలు దరిచేరవు. ఊబకాయం, దయాబెటిస్ కు కొర్రలతో చెక్ బరువుని తగ్గించడంలో సహాయపడుతుంది. కోలన్ క్యాన్సర్ తో పాటు చాలా రకాల క్యాన్సర్ లను రాకుండా అరికడుతుంది .రక్తంలో చక్కెర స్థాయిలను అరికడుతుంది.

# మార్కెట్

## తగ్గనున్న వంటనూనెల ధరలు!

### క్రూడ్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించిన కేంద్రం



న్యూఢిల్లీ : వంటనూనెల ధరలు మరింత తగ్గబోతున్నాయి. క్రూడ్ పామాయిల్, క్రూడ్ సోయబిన్ ఆయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ నూనెలపై దిగుమతి సుంకాన్ని 10 శాతం వరకు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీంతో దేశీయంగా వంటనూనెల రిటైల్ ధరలు మరింత తగ్గనున్నాయి. ఈ మూడు వంటనూనెలపై గతంలో 20 శాతం దిగుమతి సుంకాన్ని వసూలు చేసిన కేంద్రం..తాజాగా దీనిని 10 శాతానికి దించింది. దేశీయంగా వినియోగిస్తున్న వంటనూనెల్లో 50 శాతం దిగుమతులపై ఆధారపడుతున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో 159.6 లక్షల టన్నుల వంటనూనెలను దిగుమతి చేసుకున్నది. వీటి విలువ రూ.1.32 లక్షల కోట్లు. వంటనూనెల దిగుమతులపై తగ్గించిన దిగుమతి సుంకం వెంటనే అమలులోకి వచ్చిందని తెలిపింది. ఈ మూడు వంటనూనెలపై దిగుమతి సుంకం(బేసిక్ కస్టమ్ డ్యూటీ, ఇతర చార్జీలు) కలుపుకొని మొత్తంగా 27.5 శాతం వసూలు చేస్తుండగా, తాజా నిర్ణయంతో 16.5 శాతానికి దిగొచ్చింది. కానీ, రిఫైన్డ్ ఆయిల్‌పై వసూలు చేస్తున్న 32.5 శాతం దిగుమతి సుంకాన్ని యథాతథంగా ఉంచింది. వంటనూనెలపై దిగుమతి సుంకాన్ని తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఇండియన్ విజిటేబుల్ ఆయిల్ ప్రొడ్యుసర్స్ అసోసియేషన్ స్వాగతించింది. పెంచమంటే..తగ్గించారు.. దిగుమతి చేసుకునే వంటనూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచాలని కోరితే..కేంద్ర ప్రభుత్వం మాత్రం తగ్గించిందని ఎస్ఈఏ ప్రెసిడెంట్ మెహతా అస్థానా ఆందోళన వ్యక్తంచేశారు. దేశీయ ప్రాసెసింగ్ సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దిగుమతి సుంకాన్ని 40 శాతానికి పెంచాలని గతంలోనే కేంద్రాన్ని కోరినప్పటికీ ప్రస్తుతం దీనిని 10 శాతానికి దించడం సబబుకాదని విమర్శించారు.

# ఆపిల్ నుంచి అదరిపోయేలా మడతపెట్టే ఫోన్..!



ఆపిల్ కంపెనీ చాలాకాలంగా 4-మోడల్ ఐఫోన్ సిరీస్‌ను కొనసాగిస్తున్నది. ఈ ఏడాది నుంచి మార్పులు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆపిల్ ఈ ఏడాది ఐఫోన్ 17 ఎయిర్‌ను విడుదల చేయాలని యోచిస్తున్నది. ఇది ప్లస్ వేరియంట్‌ని భర్తీ చేయనున్నది. ఈ ట్రెండ్‌ను కొనసాగిస్తూ.. కంపెనీ 2026 కంపెనీ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని విడుదల చేసే అవకాశం ఉన్నది. కొత్త బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ఆపిల్ ఈ డివైజ్ కోసం క్లామ్‌షెల్ (ఫ్లిప్) డిజైన్ కాకుండా శామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ తరహాలో బుక్ స్టైయిల్ డిజైన్‌ను తీసుకురానున్నది. నివేదిక ప్రకారం.. ఐఫోన్ ఫోల్డబుల్ శామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్‌ని పోలి ఉండనున్నట్లు తెలుస్తున్నది. డిజైన్ ఐఫోన్ 17 ఎయిర్ నుంచి ప్రేరణగా తీసుకోనున్నది. ఆపిల్ త్వరలో తీసుకురానున్న ఐఫోన్ 17 ఎయిర్ ఆల్ట్రా సిమ్‌గా తెలుస్తున్నది. కేవలం 5.5 ఎంఎం మందం మాత్రమే ఉండనున్నట్లు తెలుస్తున్నది. దాంతో కెమెరా, స్పీకర్ క్వాలిటీలో రాజీ పడక తప్పదని నివేదిక పేర్కొంది. కానీ, బ్యాటరీ లైఫ్ ఐఫోన్ 16ఈ తరహాలోనే ఉంటుంది. ఇక ఐఫోన్ 17 ఎయిర్ వినూత్న డిజైన్‌ను ఆపిల్ భవిష్యత్ ఫోల్డబుల్ ఐఫోన్‌కు పునాదిగా భావిస్తున్నది. లీకుల ప్రకారం.. ఐఫోన్ ఫోల్డబుల్ పూర్తిగా తెరిచిన సమయంలో 7.8 ఇంచెస్ మెయిన్ డిస్‌ప్లే, 5.5 ఇంచెస్ ఎక్స్‌టర్నల్ స్క్రీన్‌తో వస్తుంది. స్ట్రాంగ్, డ్యూరబుల్‌తో ఫోన్‌ని తీసుకువచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందు కోసం లిక్విడ్ మెటల్‌ని ఉపయోగించనున్నట్లు సమాచారం. ఫోల్డబుల్ ఫోన్ ఓపెన్ చేసిన సమయంలో 4.5 ఎంఎం.. మతపెట్టిన సమయంలో 9 ఎంఎం నుంచి 9.5 ఎంఎం మందం ఉండనున్నది. ఇదే నిజమైతే ఇప్పటి వరకు ఉన్న ఫోల్డబుల్ ఫోన్‌లలో ఇదే స్లిమ్ ఫోన్‌గా మారనున్నది. ఇక ఆపిల్ ఫేస్ టచ్ ఐడీకి బదులుగా టచ్ ఐడీ సెన్సార్‌ను తీసుకురానున్నట్లు తెలుస్తున్నది. ఫోన్ క్వాలిటీని మెరుగుపరిచేందుకు టైటానియం ఛాసిస్‌ను ఉపయోగించవచ్చని తెలుస్తున్నది. దాంతో మొబైల్ తక్కువ బరువుతో ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ అందించనుంది. ఇప్పటి వరకు మొబైల్ స్పెసిఫికేషన్స్‌ను ఆపిల్ వెల్లడించలేదు. కేవలం ఇవన్నీ లీకులు మాత్రమే. ఇక ఈ మొబైల్ ధర అమెరికాలో 2,300 డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.1.91లక్షలుగా ఉండనున్నట్లు తెలుస్తున్నది.

## ఎస్బీఐ అమృత్ వృష్టి.. ఆకర్షణీయ వడ్డీతో ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్


ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఈ నెల 1 నుంచి తమ పాపులర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) పథకం అమృత్ కలశ్‌ను ఆపేసింది. అయితే మరో ప్రత్యేక ఎఫ్‌డీ అమృత్ వృష్టిని కొనసాగిస్తున్నది. ఇందులో డిపాజిట్‌దారులకు మరింత వడ్డీ ఆదాయం లభిస్తుండటం విశేషం. దీని కాలపరిమితి 444 రోజులు. రెగ్యులర్ ఇన్వెస్టర్లకు వార్షిక వడ్డీరేటు 7.25 శాతం వర్తిస్తుంది. సీనియర్ సిటిజన్లకు మాత్రం 7.75 శాతం వడ్డీ వస్తుంది. ఇక 80 ఏండ్లు దాటినవారికైతే ఇది 7.85 శాతంగా ఉండటం గమనార్హం.

ప్యాట్రన్స్, వుయ్-కేర్

ఎస్బీఐ పరిచయం చేసిన కొత్త టర్మ్ డిపాజిట్ సదుపాయమే ఈ 'ప్యాట్రన్స్'. 80 ఏండ్లు, ఆపై వయసు కలిగినవారికే ఈ ప్రత్యేక ఎఫ్‌డీ అందుబాటులో ఉంటుంది. దీనిపై వార్షిక వడ్డీరేటు గరిష్ఠంగా 10 శాతం అందుకోవచ్చు. అలాగే 'వుయ్-కేర్' పేరిట 5-10 ఏండ్ల ఎఫ్‌డీలకు సీనియర్ సిటిజన్ల కోసం 7.50 శాతం వడ్డీనిస్తున్నది.



# మండలిలో ఫోటోలతో శ్రీవారికి అపచారం



## లడడూలో వాడింది నెయ్యే కాదని సిట్ చెప్పింది

## లడ్డూ గురించి మాట్లాడితే హెరిటేజ్‌ను ముందుకు తెచ్చారు

## తప్పు చేసిన ఎవ్వరినీ వదలబోనన్న సిఎం చంద్రబాబు

పల్నాడు,ఫిబ్రవరి21 : చెప్పులు వేసుకుని వేంకటేశ్వరస్వామి ఫొటోలను మండలిలో వైకాపా సభ్యులు విసిరేశారని సిఎం చంద్రబాబు మండిపడ్డారు. శ్రీవారి విషయం బయట మాట్లాడకూడదని రెండు రోజులుగా ఆగానన్నారు. వేంకటేశ్వరస్వామి స్వయంగా తనను కాపాడారని.. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. ఏపీ శాసనమండలిలో వేంకటేశ్వర స్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు చేసిన నిరసనలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ అంశంపై వినుకొండ సభలో సీఎం మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూను అపవిత్రం చేశారని చెబితే హెరిటేజ్‌ను తెరపైకి తీసుకొచ్చారన్నారు. 'నేను ప్రాణం పోయినా తప్పు చేయను' అని స్పష్టం చేశారు. లడ్డూ ప్రసాదానికి వాడింది నెయ్యే కాదని సిట్ చెప్పిందన్నారు. తప్పు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. తప్పును పక్క వాళ్లపై నెట్టే నీచులు కూడా ఉన్నారన్నారు. అలాంటి కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయం చేయాలా అని విమర్శించారు. తాను కూడా జైలుకు వెళ్తానని ఊహించలేదని.. నోటీసు ఇస్తే సమాధానం చెప్పేవాడినని సీఎం చంద్రబాబు అన్నారు. 'నా ప్రాణం పోయినా పరవాలేదు... రాష్ట్రం కోసం పోరాడతాను' అని చెప్పుకొచ్చారు. చాలా మంది తాను జైల్లో నుంచి ప్రాణాలతో బయటకురారని అనుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొందరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు మట్లాడుతున్నారని.. రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. డ్రగ్స్ మత్తులో ఆడబిడ్డల జోలికొస్తే వారికదే చివరిరోజు అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వివేకా హత్యను గుండె పోటు అని నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నారాసుర రక్త చరిత్ర అంటూ తనపై నెపం నెట్టారని.. వివేకా హత్య చుట్టూ నాటకాల రాయుడు నాటకాలు ఆడారంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సులో కాంగ్రెస్ తీరు ఆవేదన కలిగించిందన్నారు. కాంగ్రెస్ తీరు దేశానికి మంచిది కాదన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారో ప్రజలు గమనించాలని తెలిపారు. దేశానికి మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

# క్యాతన్‌పల్లిలో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

## బాల్క సుమన్ తదితరులపై కేసులు ఎత్తేయాలి

## మాజీమంత్రి కొప్పల ఈశ్వర్ డిమాండ్

మంచిర్యాల,ఫిబ్రవరి21 : జిల్లాలోని క్యాతనపల్లిలో బాల్కసుమన్ తో పాటు బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం బీఆర్ఎస్, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు,చందర్, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేని శంకర్ మాట్లాడారు. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని అన్నారు.తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నాడని ఆరోపించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులలో బీఆర్ఎస్, సీపీఐ కూటమి 14 వార్డులు గెలుచుకోగా ప్రజాస్వామ్యబద్ధంగా జరుగవలసిని చైర్మన్ ఎన్నికను మంత్రి వివేక్, ఎంపీ వంశీ అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ దమ్మీ కమిషన్ మారిందని,బాల్క సుమన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులపై మంత్రి వివేక్ ప్రోద్బలంతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. క్యాతన పల్లి మున్సిపాలిటీ చేజిక్కించు కావాలన్న కుట్రలతో బీఆర్ఎస్, సీపీఐ కూటమి కౌన్సిలర్లను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి వివేక్ ఆదేశాలతో సింగరేణి అధికారులు క్యాతన పల్లి మున్సిపాలిటీ 11 వ వార్డు కౌన్సిలర్ భీమాగౌడ్ ఇంటిపై దాడి చేసి, కుటుంబసభ్యులపై దౌర్జన్యం చేశారని తెలిపారు. భీమాగౌడ్ తో కుటుంబానికి బీఆర్ఎస్ తరపున అండగా ఉంటామని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ రాజ్యాంగం పట్టుకొని తిరుగుతున్న రాహుల్ గాంధీకి రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. మంత్రి వివేక్ రేవంత్ తో తిరిగి దొంగలా మారిందని,సింగరేణి అధికారులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు పనిచేస్తున్నారని విమర్శించారు. చెన్నూరు నియోజకవర్గంలో ఎమర్జెసి పాలన నడుస్తున్నదని ఆరోపించారు.టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బీఆర్ఎస్ కౌన్సిలర్ భీమాగౌడ్ కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు.

# మండలిలో స్వామివారికి వైసిపి అపచారం

## ఇది ముమ్మాటికి దైవద్రోహమే

## టిటిడి సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి ఆగ్రహం

తిరుపతి,ఫిబ్రవరి21 : శాసనమండలిలో వైసీపీ నేతలు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పట్ల చూపిన వ్యవహారాన్ని టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఇది దైవద్రోహం..అపచారం' అని మండిపడ్డారు. శాసనమండలిలో వైసీపీ నేతలు చెప్పులు, బూట్లు వేసుకుని వేంకటేశ్వర స్వామి ఫోటోలు పట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జగన్‌మోహన్ రెడ్డి కళ్లల్లో ఆనందం చూడాలని, ఆయనను సంతృప్తి పరిచేందుకు నేతలు వ్యవహరించిన తీరు దురదృష్టకరమని మండిపడ్డారు. 'మీరు వేంకటేశ్వర స్వామి భక్తులా? యేసు భక్తులా?' సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్వామి భక్తులైతే ఈ విధంగా ప్రవర్తించరని ఆయన అన్నారు.వైసీపీ నేతలకు బుద్ధి లేదని భానుప్రకాశ్ రెడ్డి విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు టీటీడీని టా÷-గ్గ్ం÷ట్ చేసి దాడులు చేశారని గుర్తు చేశారు. వైసీపీ నేతలు చెప్పులు వేసుకొని వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని తీసుకువెళ్లిన సంఘటనపై న్యాయ నిపుణులతో మాట్లాడానని, స్వామివారి పట్ల అపచారం చేసిన వారికి లీగల్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. హిందువులను గౌరవించే వ్యక్తి అయితే జగన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచే దీనికి డైరెక్షన్ జరిగిందని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ ధర్మాన్ని, దేవాలయాలను అవహేళన చేసే విధంగా వ్యవహరించారని ఆయన మండిపడ్డారు. శాసనమండలి పెద్దల సభను వైసీపీ నేతలు 'రాక్షస సభ'గా మార్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ ధర్మంపై విష ప్రచారం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. నిన్నటి సంఘటనపై జగన్‌మోహన్ రెడ్డి సహా అందరూ క్షమాపణ చెప్పాలని, అలిపిరికి వచ్చి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన ఏడుకొండలపై కొలువైన స్వామితో ఆటలాడుకోవడం మంచిది కాదని... గతంలో విమర్శించిన వారు మాడి మసైపోయారని హెచ్చరించారు. వేంకటేశ్వర స్వామి ఆగ్రహం వల్లే వైసీపీ 11 స్థానాలకు పరిమితమయ్యారని భానుప్రకాశ్ వ్యాఖ్యలు చేశారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ అని.. వారిలో మొదటి స్థానంలో భూమన కరుణాకర్ రెడ్డి ఉన్నారని భాను ప్రకాశ్ ఎద్దేవా చేశారు. కరుణాకర్ రెడ్డి సిట్ విషయంలో మాట్లాడిన దానిలో వాస్తవం లేదని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి నెయ్యి కొనుగోలులో మార్పులు చేసినప్పుడు భూమన ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. వైసీపీ నేతలు హిందూ ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాన్ తిరగే పరిస్థితి లేదన్నారు. ఎన్డీఏ కూటమిని అడ్డుకోలేకనే టీటీడీని అడ్డుపెట్టుకుని డ్రామాలు చేస్తున్నారని భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

# ఆయేషా మీరా హత్య కేసు ముగింపు

## విజయవాడ సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పు

## అవశేషాలను తల్లిదండ్రులకు అప్పగింత!

## ఫిబ్రవరి 27న తెనాలిలో అంత్యక్రియలు

అమరావతి, ఫిబ్రవరి 21 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో విజయవాడలోని సీబీఐ ప్రత్యేక కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తును ముగిస్తున్నట్లు ప్రకటించిన న్యాయస్థానం.. వైద్య బృందం సేకరించిన ఆయేషా భౌతిక అవశేషాలను ఆమె తల్లిదండ్రులకు అప్పగించాలని సీబీఐని ఆదేశించింది. ఫిబ్రవరి 27న తెనాలిలో ప్రభుత్వ భద్రత నడుమ మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించాలని స్పష్టం చేసింది. ఆయేషా హత్య కేసులో నిందితులను గుర్తించడానికి తగిన ఆధారాలు లభించలేదని సీబీఐ ఇటీవల కోర్టుకు తుది నివేదిక సమర్పించింది. ఈ నివేదికను తాజాగా న్యాయస్థానం ఆమోదించింది. దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు ఆయేషా మీరా మృతదేహానికి రెండో సారి పోస్టుమార్టం నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి వైద్యుల అభిప్రాయం తీసుకున్న అనంతరం అవశేషాలను సీబీఐ కోర్టు ముందుంచారు. ఈ క్రమంలో తమ కుమార్తె అవశేషాలను అంత్యక్రియల నిమిత్తం తమకు అప్పగించాలని కోరుతూ ఆయేషా తల్లిదండ్రులు షంషాద్ బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషా పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, ఫిబ్రవరి 27వ తేదీ తెనాలిలో అంత్యక్రియలు జరపాలని ఆదేశించింది. ఈ ప్రక్రియ మొత్తాన్ని సీబీఐ, రెవెన్యూ, పోలీసు అధికారులు, మత పెద్దల సమక్షంలో వీడియో రికార్డింగ్ చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అవశేషాల తరలింపునకు ప్రత్యేక వాహనం, ఎస్కార్ట్, భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2007లో విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలోని హాస్టల్‌లో ఆయేషా మీరా దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే.

# కామారెడ్డి ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి

## కాంగ్రెస్ కార్యకర్తల దాడితో ఉద్రిక్తత

## పరస్పరం దాడి చేసుకున్న బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు

## పోలీసులు రంగోలకి దిగడంతో అదుపులోకి పరిస్థితి

కామారెడ్డి,ఫిబ్రవరి21 : కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మహేందర్‌రెడ్డి కారును భాజపా కార్యకర్తలు ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైటెన్షన్ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మధ్య మాటల యుద్ధం ఉద్రిక్తతలకు దారితీసింది. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ నేత గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రయత్నించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ప్రభుత్వ, అరోరా కాలేజీ భూములను వెంకట రమణారెడ్డి కబ్జా చేశారని షబ్బీర్ ఇటీవల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన వెంకట రమణారెడ్డి.. ప్రభుత్వ కాలేజీ భూములు, శిశుమందిర్ పాఠశాల, అరోరా కాలేజీ విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలపై తాను చర్చకు సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం ఉందని.. సాక్ష్యాధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాలు విసిరారు. ఈ నేపథ్యంలో శిశుమందిర్ వేదికపై బహిరంగ చర్చకు రెండు పార్టీలు సిద్ధమయ్యాయి. ఇరు పార్టీల నేతల సవాళ్లతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యాంప్ ఆఫీసు నుంచి బయటకు రాకుండా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేశారు. మరోవైపు సవాలును స్వీకరించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ సర్పంచ్ గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ విషయం తెలిసిన బీజేపీ కార్యకర్తలు అక్కడకు చేరుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ముదరడంతో మహేందర్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. కారును బోల్తా పడేశారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం

## వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకున్న సిట్

అమరావతి,ఫిబ్రవరి21 : మద్యం కుంభకోణం కేసులో.. విచారణను సిట్ వేగవంతం చేసింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారుల్లో ఒకరైన వాసుదేవరెడ్డిని పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. దాదాపు రూ. 3,500 కోట్ల మేర అవినీతి జరిగినట్లు ఆరోపణలు వస్తున్న ఈ కేసులో వాసుదేవరెడ్డి అరెస్ట్ అత్యంత కీలకంగా మారింది.వాసుదేవరెడ్డి వైసీపీ హయాంలో బెవరేజెస్ కార్పొరేషన్‌లో కీలక బాధ్యతల్లో ఉండి, మద్యం పాలసీ రూపకల్పన, కంపెనీల ఎంపికలో కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు నిర్ధారించారు. మద్యం కుంభకోణంలో వాసుదేవరెడ్డిని రెండో నిందితుడిగా (ఏ2) సిట్ అధికారులు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆయన కొన్ని మద్యం కంపెనీలకు లబ్ది చేకూర్చారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ.. సిండికేట్లకు మేలు చేస్తూ వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి వాసుదేవరెడ్డి ఇప్పటికే కింది కోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కోర్టు బెయిల్ నిరాకరించడంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో విచారణ జరుగుతుండగానే పోలీసులు ఆయన్ని అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఈ కేసులో కీలక వ్యక్తుల పేర్లు బయట పెట్టేందుకు వాసుదేవరెడ్డి 'అప్రూవర్' గా మారే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఆయన అప్రూవర్‌గా మారితే.. ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనేది బయటకు వచ్చే అవకాశం ఉంది. వాసుదేవరెడ్డి అరెస్ట్‌తో ఏపీ రాజకీయాల్లో వేడి రాజుకుంది. మద్యం సరఫరాలో జరిగిన అవకతవకలు, డిజిటల్ పేమెంట్లకు అవకాశం ఇవ్వకుండా నగదు రూపంలో జరిగిన లావాదేవీలపై సిట్ అధికారులు దృష్టి సారించారు. ఆయన అరెస్ట్ తర్వాత మరికొంత మంది అధికారులు, రాజకీయ నేతలకు నోటీసులు అందే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

# కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## బైక్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి

కరీంగనర్,ఫిబ్రవరి21 : కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి రాజీవ్ రహదారిపై బైక్ ను కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై వెళ్తోన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. హుస్నాబాద్ నుంచి తోటపల్లికి వెళ్తుండగా కొత్తపల్లి దగ్గర ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో కాసేపు హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. స్తానికుల సమాచారంతో ఘటనా స్తలానికి వచ్చిన పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు అవదూత శ్రీనివాస్, శ్రీరామ రామచంద్రంగా గుర్తించారు. వీరిద్దరూ బొమ్మనపల్లి మండలం చిరుగుమామిడి గ్రామస్తులుగా గుర్తించారు పోలీసులు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో స్తానికులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ప్రతి కుక్కకూ ఓ రోజు వస్తుంది

## ఎన్ని కేసులు పెట్టినా, చావనైనా చస్తాను

## ఎట్టిపరిస్థితుల్లో నేను తగ్గనే తగ్గను

## వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు

అమరావతి, ఫిబ్రవరి 21 : వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రతి కుక్కకూ ఒక రోజొస్తుంది. ఈ రాంబాబు అనే కుక్కకు కూడా ఓ రోజు వస్తుంది. అప్పుడు తగ్గనే తగ్గను' అని ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న ఆయన, బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. అనంతరం నిన్న గుంటూరులోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశానికి ముందు, ఆయన తాడేపల్లిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. తనపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు బనాయించారని జగన్‌కు వివరించారు. దీనిపై స్పందించిన జగన్, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, న్యాయపోరాటం చేద్దామని భరోసా ఇచ్చారు. మీడియాతో మాట్లాడుతూ, తాను ఆవేశంలో అన్న మాటలపై రియలైజ్ అయ్యానని తెలిపారు. జైలు జీవితాన్ని ఎంజాయ్ చేశానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. తన పోరాటం మాత్రం ఆగదని స్పష్టం చేశారు. 'ఎన్ని కేసులు పెట్టుకున్నా తగ్గను. చావనైనా చస్తాను గానీ, తగ్గే ప్రసక్తే లేదు' అని పేర్కొన్నారు.

# కార్లతో ర్యాలీతో నోటీసుల ఉల్లంఘన..

## అంబటి రాంబాబు, జక్కంపూడి రాజాలపై కేసు నమోదు

అమరావతి, ఫిబ్రవరి 21 : మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై మరో కేసు నమోదయింది. ఆయనతో పాటు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పలువురు వైసీపీ నేతలపై కూడా రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు ఇచ్చిన నోటీసులను ధిక్కరించి భారీ ర్యాలీ నిర్వహించడంతో వివిధ సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు. ఈ కేసును రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ బాజీలాల్ విచారణ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... 18 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న అంబటి రాంబాబు రెండు రోజుల క్రితం బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈనెల 19న రాజమండ్రి నుంచి గుంటూరుకు బయలుదేరిన అంబటి రాంబాబుకు పోలీసులు సెక్షన్ 30 కింద నోటీసులు అందించారు. కార్లతో భారీ ఊరేగింపు నిర్వహించవద్దని, రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిపై అధిక వాహనాలతో వెళ్లకూడదని నోటీసులో పేర్కొన్నారు. అయినప్పటికీ అంబటి, జక్కంపూడి రాజా తమ అనుచరులతో కలిసి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వారిపై కేసులు నమోదయ్యాయి.

# తిరుమలలో పోటెత్తిన భక్తులు..

## సర్వదర్శనానికి 20 గంటల సమయం

తిరుమల, ఫిబ్రవరి 21 : తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కొండపై భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శనివారం ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం, శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. గురువారంతో పోలిస్తే దర్శన సమయం 10-12 గంటల నుంచి ఒక్కసారిగా 20 గంటలకు చేరడం రద్దీ తీవ్రతకు అద్దం పడుతోంది. మరోవైపు, రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, దర్శన సమయాన్ని తగ్గించే లక్ష్యంతో టీటీడీ అదనపు ఈవో ఆధ్వర్యంలో నిన్న ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డేటా ఆధారిత వ్యూహంతో రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్యే జివి ఆసక్తికర వ్యాఖ్యల

## 50కోట్లు అనడానికి బదులు 50వేల కోట్లు అంటూ వ్యాఖ్య

## సరిదిద్ది నవ్వుకున్న చంద్రబాబు

పల్నాడు,ఫిబ్రవరి 21 : వినుకొండలో సీఎం చంద్రబాబు పర్యటనలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రసంగిస్తూ.. వినుకొండలో పార్కు, స్టేడియం, స్విమ్మింగ్‌పూల్ నిర్మాణం కోసం రూ.50 వేల కోట్లు నిధులు కేటాయించాలని అన్నారు. అది విన్న సీఎం చంద్రబాబు నవ్వులు చిందించారు. అనంతరం ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను సరిదిద్దుకొని రూ.50 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ వ్యాఖ్యలతో అక్కడున్న టిడిపి వారు కూడా నవ్వులు చిందించారు.



# కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది

'ధమాకా' తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ-అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'భగవంత్ కేసరి' హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.'స్కంద' 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన్' 'గుంటూరు కారం' 'రాబిన్ హుడ్' 'జూనియర్' 'మాస్ జాతర' 'పరాశక్తి' ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది.అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది.మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!





## రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా

తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్‌గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. "నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు.ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్‌గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. "కర్మ అనేది ఉంటుంది అని అది ఎవరినీ వదిలిపెట్టదు" అనే ఆమె మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



## స్టార్ హీరోహీరోయిన్లకు మించిన క్రేజ్

ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్ధతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్ధతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట. ఇప్పుడు ఈ విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.



## ఫంకీ క్లోజింగ్ కలెక్షన్లు...

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్ట్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మించిన చిత్రం ఫంకీ. విశ్వక్‌సేన్, కాయదు లోహర్‌లు జంటగా నటించగా.. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వం వహించారు. వీకే నరేష్, వీటీవీ గణేష్, సంపత్ రాజ్, ఈశ్వరి రావు, రఘుబాబు, మురళీధర్ గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్షన్ చేశారు.. నవీన్ నూలి ఎడిటర్‌గా, సురేష్ సారంగం సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13వ తేదీన ఫంకీ మూవీ వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఫంకీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? బ్రేక్‌ఈవెన్ టార్గెట్ ఎంత? విశ్వక్‌సేన్ మూవీకి క్లోజింగ్ కలెక్షన్స్ ఎంత? ఫంకీకి లాభమెంత? నష్టమెంత? అనేది పరిశీలిస్తే...నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యునరేషన్, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ ఖర్చులు కలిపి ఫంకీ సినిమాకు దాదాపు 25 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. ఇక ఈ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ విషయాన్ని పరిశీలిస్తే.. నైజాం థియేట్రికల్ రైట్స్ 4 కోట్ల రూపాయలు, సీడెడ్ థియేట్రికల్ రైట్స్ 1.25 కోట్ల రూపాయలు, ఆంధ్రా థియేట్రికల్ రైట్స్ 5 కోట్ల రూపాయలు చొప్పున తెలుగు రాష్ట్రాల్లో 10.25 కోట్ల రూపాయల బిజినెస్ చేసింది ఫంకీ. కర్ణాటక ం రెస్టాఫ్ ఇండియా థియేట్రికల్ రైట్స్ 75 లక్షల రూపాయలు, ఓవర్సీస్ థియేట్రికల్ రైట్స్‌ను మోక్షా మూవీస్ 2 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. దాంతో వరల్డ్ వైడ్‌గా ఫంకీ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ 13 కోట్ల రూపాయల మేర చేసింది. విశ్వక్‌సేన్ మూవీ లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 14 కోట్ల రూపాయల షేర్, 28 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.




## పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను

ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, దూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రీయ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషం, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి అస్సీ మూవీకి 40 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. టీజర్, ట్రైలర్ తదితర ప్రమోషనల్ కార్యక్రమాలతో అస్సీ మూవీకి ఓ మాదిరిగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com